# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 29, జూన్ 2023 | 16 పేజీలు


## ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన బిజిగిరి షరీఫ్ దర్గా



2వ పేజీలో...




2 లో..

# రైస్ మిల్లర్ల మాయాజాలం

- రైతుల ధాన్యంలో భారీగా కోతలు - లబోదిబోమంటున్న రైతులు



**చందుర్తి, ప్రభాతవార్త :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రంలో విక్రయించగా ఇదే అదనుగా భావించిన రైస్‌మిల్లర్లు భారీగా కోతలు విధించారు. చందుర్తి సింగిల్విండో పరిధిలో పెద్ద ఎత్తున ధాన్యంలో కోతలు విధించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఒక్కొక్క బస్తా 42 కిలోల 600 గ్రాములకు రైతుల ఇష్టం మేరకు తూకం వేయగా తరుగు పేరిట రైస్ మిల్లర్లు 44 కిలోలకు ధాన్యాన్ని దిగుమతి చేసుకున్నారు.

### కంటి శాస్త్ర చికిత్సకు అందుబాటులోకి వచ్చిన

# అత్యాధునిక ఫాకో మిషన్



2 లో..

జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

**కరీంనగర్ ప్రభాతవార్త:** కంటి సమస్యలతో భాదపడే వారికి ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా అదునాతన కంటి ఆపరేషన్ చేసే ఫాకో యంత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రులలో అధునాతన పరికరాల ద్వారా కాంటరాక్ట్ ఆపరేషన్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఫాకో మిషన్‌ను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫాకో మిషన్ గురించి కలెక్టర్ వివరిస్తూ, కంటి సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అత్యాధునిక పరికరాలతో వైద్య సేవలను అందించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 30లక్షలతో ఫాకో మిషన్‌లను అందించిందన్నారు.

### స్వచ్ఛ ఓటరు జాబితా లక్ష్యంగా

# పని చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



16లో...

# గ్రూప్ 4 పరీక్ష సజావుగా నిర్వహించాలి

- ఉదయం 9.45.. మాధ్యాహ్నం 2.15 లోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి
- పరీక్ష కేంద్రంలోకి మొబైల్ సహ ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను అనుమతించవద్దు
- జిల్లాలో 50 పరీక్ష కేంద్రాల్లో 14 వేల 11 మందికి పరీక్ష నిర్వహణ
- జూలై 1న నిర్వహించనున్న గ్రూప్ 4 పరీక్షకు అన్ని ఏర్పాట్లు
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

2 లో..

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 28, ప్రభాతవార్త:** జిల్లాలో జూలై 1న నిర్వహించనున్న గ్రూప్ 4 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేసి సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు.



# తొలి ఏకాదశికి ఆలయాల ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి..)

తెలుగు నూతన సంవత్సరాదిలో తొలి పండుగ కావడంతో భక్తిశ్రద్దలతో జరుపుకోనున్నారు. హిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాధాన్యత ఉన్న పండుగ. తెలుగు సంవత్సరంలో అన్ని పండగలను వెంట పెట్టుకొచ్చే తొలి ఏకాదశికి ఎంతో విశిష్టత ఉంది. ఆషాడ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు. సంవత్సరంలో వచ్చే 24 ఏకాదశులు ఏదో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఏకాదశి అంటే 11 అని అర్థం. ఆషాఢ మాస ఏకాదశి తొలి ఏకాదశిగా జరుపుకుంటారు. దీనినే శయన ఏకాదశి, ప్రథమ ఏకాదశి, హరివాసరము అని కూడా పేర్కొంటారు. ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు నేడు దక్షిణ దిశకు వాలుతున్నట్లు కనిపిస్తారు. చాతుర్మాస్య వ్రతం కూడా జరుపుకుంటారు. గో పద్మ వ్రతాన్ని ఆచరిస్తారు. ఏకాదశి వ్రత మహత్యాన్ని పురాణాల్లో పేర్కొన్నారు. ఏకాదశి రోజు సూర్యోదయానికి ముందు కాలకృత్యాలు తీర్చుకుని శ్రీహరిని పూజిస్తారు. ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. జాగరణ చేసా _రు. పలుచోట్ల అన్నదానాలు కూడా చేపడతారు. ఏకాదశి రోజు శ్రీహరిని నిష్టతో పూజించాలి. పసుపు, కుంకుమలు, పుష్పాలతో అలంకరించాలి. స్వీటును నైవేద్యంగా సమర్పిస్తారు. అష్టకష్టాలతో తలమునకలవుతున్న మానవ జాతిని ఉద్దరించడానికి సాక్షాత్తు శ్రీహరే ఈ ఏకాదశిని ఏర్పాటు చేశాడని వ్రతాన్ని నియమ నిష్టలతో ఆచరిస్తే సమస్యల నుండి విముక్తి పొందుతారని మరణానంతరం వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని పద్మ పురాణంలో పేర్కొన్నట్లు చెబుతుంటారు. ఏకాదశికి సంబంధించి పురాణాల్లో ఎన్నో కథలు ఉన్నాయి. కాలజంగుడు అనే రాక్షసుని కుమారుడు మురాసురునితో యుద్దంలో గెలవలేక అలసిపోయిన విష్ణువు తన సంకల్పంతో తన శరీరం నుండి ఒక కన్యకను జనింపజేసాడు. ఆమెను ఏకాదశి అని పిలుస్తారు. విష్ణుమూర్తిని మూడు రకాల కోరికలు కోరింది. అన్ని తిథుల్లో కంటే ప్రముఖంగా ఉండి అందరితో పూజలందుకోవాలి. ఈ తిథి యందు భక్తితో పూజించి ఉపవాస దీక్షలు ఆచరించిన వారికి మోక్షం లభించాలి. సదా మీకు ప్రియంగా ఉండాలని కోరినట్లు పురాణ కథలు పేరొ ్కంటున్నాయి. ఏకాదశి రోజున శాఖాహారానికే పరిమితమైతే మంచిది. ఉపవాస దీక్షలు, జాగరణ చేస్తే పుణ్య ఫలితాలు కలుగుతాయి. ఏకాదశి రోజు పేల పిండిని తినే ఆచారముంది. పేలాల్లో బెల్లం, యాలకులను దంచి కలిపి పిండిని తయారు చేస్తారు. ఏకాదశి రోజు అన్ని దేవాలయాల్లో పేల పిండిని ప్రసాదంగా అందజేస్తారు. ఆరోగ్యపరంగా పేల పిండి మంచిది. గ్రీష్మ రుతువు ముగిసి వర్ష రుతువు ప్రారంభమవుతున్నందున శరీరానికి ఈ పిండి వేడిని కలగజేయడమే కాకుండా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. వేకువజామున భక్తులు తలంటు స్నానాలను ఆచరించి ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, పూజల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కానున్నారు. ఇప్పటికే ఇళ్లను శుభ్రంగా కడుక్కుని ముగ్గులతో అలంకరించారు. తొలి ఏకాదశి కావడంతో కార్యక్రమాల నిర్వహణకు ఆలయాల్లో ప్రత్యేక పూజల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

# ఆర్ట్స్ కళాశాలలో ఎంసెట్ కౌన్సిలింగ్ ప్రారంభం



ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా 2023-24 విద్యాసంవత్సరానికి గాను ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ కోసం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం ఎంసెట్ కౌన్సిలింగ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ అడ్మిషన్ స్లిప్పును అందచేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎంసెట్ కౌన్సిలింగ్ ప్రక్రియ జూలై 4వ తేదీ వరకు నిర్వహించబడుతుందన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యే విద్యార్థులు ముందుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తోకౌన్సిలింగ్ సెంటర్‌కు హాజరు కావాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కళాశాల సహాయక రిజిస్టర్ డా.నరసింహారావు, డా.సుధీర్, డా.రెహమాన్, డా.నహీదా, డా.శ్రీలత, డా.మాధవి పాల్గొన్నారు.

# యువత ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలి. చెట్టుపల్లి వెంకటేశ్వర్లు

### రాజీవ్‌గాంధీ క్విజ్ కాంపిటీషన్‌ను విజయవంతం చేయాలి

మంగపేట జూన్28, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌ను వచ్చే నెల 1,2,3 తేదీల్లో నిర్వహించనున్నారు. అందులో మొదటి బహుమతి స్కూటీ, ల్యాప్‌టాప్‌లు, ఐఫోన్‌లు, పవర్ బ్యాంక్‌లు, స్మార్ట్ ఫోన్‌లు, స్మార్ట్ వాచ్‌లు, హార్డ్ డ్రైవ్‌లు, ఇయర్ ఫోన్‌లు ఉన్నాయని యువత అత్యధికంగా పాల్గొని బహుమతులు గెలుపొందాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు బుధవారం పిలుపు నిచ్చారు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను, అమర వీరులను మోసం చేసిందని సీఎం కేసీఆర్ అమర వీరులు ఏరోజైనా తలుచుకున్నది లేదని తెలంగాణలో నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఉద్యమాలు చేశారని కేవలం కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయని వెంకటేశ్వర్లు విమర్శించారు. తెలంగాణా రాష్ట్రం కోసం కొట్లాడిన నిరుద్యోగుల బతుకులు ఏవిధంగా ఉన్నాయో చూస్తున్నారా అని ప్రశ్నించారు. ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి పేపర్ లీక్ చేసింది మీ ప్రభుత్వంలో కాదా బంగారు తెలంగాణలో ఎంత మంది యువతీ యువకుల ఉసురు తీసుకున్నారో తెలియదా. 9సంవత్సరాల కాలంలో ఇచ్చిన నోటిఫికేషన్‌లు ఎన్ని నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి రాక ఉన్నత చదువులు చదివిన యువత నేడు ఉపాది హామీ పనులకు వెళ్ళాల్సి వస్తుందని విమర్శించారు. నిరుద్యోగులను పట్టించుకో లేదు కనీసం విద్యార్థులనైనా పట్టించు కోవడం లేదని విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు ఇవ్వడం లేదని కనీసం స్వయం ఉపాధికైనా ఋణాలు ఇవ్వాలని ప్రాధేయపడుతున్నా ప్రభుత్వం పట్టించు కోవడం లేదని ప్రభుత్వ ఉద్యోగులకు సైతం సమయానికి జీతాలు రావడం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా యువత ఆలోచించాలని కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని, ఆదరించాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సంవత్సరంలో 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కారుభోతుల నర్సయ్య గౌడ్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్‌ఖాన్, బీసీసెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు హిదయతుల్లా, సీనియర్ నాయకులు అయ్యోరి యానయ్య, తూడి భగవాన్‌రెడ్డి, బసరికాని హరిక్రిష్ణ, పోడెం నగేష్, భూర్గుల సతీష్, అంజిబాబు, ఏవీఆర్‌మూర్తి, లంజపెల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యపు నీడన పల్లె ప్రకృతి వనం

### పల్లె ప్రకృతి వనంలో సంచరిస్తున్న పశువులు

### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి

### కేసీఆర్ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్న అధికారులు



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: ఏటూరునాగారం మండలంలోని గ్రామం అల్లంవారి ఘణపురం పల్లె ప్రకృతి వనంలో పంచాయతీ అధికారుల పర్యవేక్షణ కొరవడి పశువులు మేత కోసం సంఘటనపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి లక్షల రూపాయల ఖర్చుతో పల్లె ప్రకృతి వనాల నిర్వహణ ఘనంగా చేపట్టి జాతీయస్థాయిలోనే తెలంగాణ రాష్ట్రానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించి పెట్టింది. కానీ కొందరు నిర్లక్ష్యపు అధికారుల వలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ కలల సహకారానికి గండి కొట్టింది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన గ్రామపంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారుల పనితనానికి నిదర్శనమే అల్లం వారి ఘనపురం పల్లె ప్రకృతి వనంలో నెలకొన్న దృశ్యం. పల్లె ప్రకృతి వనాలు పశువులు మేత కొరకేనా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. పల్లె ప్రకృతి వనాలు చూసుకునే బాధ్యత గ్రామసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఒక పని మనిషినీ కేటాయించి పల్లె ప్రకృతి అందాలను మరింత అందంగా ఉండే విధంగా చూసుకోవాలని, దీనిపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గ్రామాభివృద్ధికి సహకరించండి

తాడ్వాయి ప్రభాతవార్త:

కామారం జిపి 5వ వార్డు మెంబర్ కోర్నిబెల్లి శేషగిరి ఆధ్వర్యంలో గ్రామస్తులు గ్రామాభివృద్ధికి సంబందించిన వివిధ అంశాలపై స్థానిక ఎస్ఎస్ తాడ్వాయి తహసిల్దార్‌తో చర్చించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు ఎక్కడ చేపట్టాలి అనే దానిపై చర్చించడం జరిగింది. అంతే కాకుండా ఏటూరునాగారం హైవే రోడ్ నుంచి కామారం గ్రామానికి ఇటీవల బిటి రోడ్‌కు నిధులు మంజూరు కాగా అటవీ శాఖ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేసే అంశంపై చర్చించి పర్మిషన్ ఇప్పించుటకు మీ స్థాయిలో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాయం హన్మంతరావు, కాక దయాకర్, రేగ లక్ష్మి, పాయం లక్ష్మినర్సమ్మ, కళావతి, గ్రామ ఎంప్లాయిస్ యూనియన్ మైపతి సంతోష్, రేగ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# విస్తృతంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

సారపాక, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక పారిశ్రామిక ప్రాంతంలో బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెంకటేశ్వర్లు (డిప్యూటీ తహసిల్దార్ ప్రజాపంపిణీ) విస్తృతంగా ఆకస్మిక దాడులు నిర్వహించారు. వివరాలలోకి వెళితే కొద్దిరోజులుగా సబ్సీడీ గ్యాస్ సిలిండర్‌లు, చిన్న సిలిండర్‌లోకి రిఫిల్లింగ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపించడంతో అక్రమంగా గ్యాస్ సిలిండర్‌లు నిల్వఉంచిన స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 6 సిలిండర్‌లను సీజ్ చేసి, 6ఏ కేసును నమోదు చేశారు. ఇదిలా ఉండగా మంగళవారం నిర్వహించిన తనిఖీలలో 15 గ్యాస్ బండలను స్వాధీనం చేసుకుని వారిపై 6ఏ కేసు నమోదు చేశారు. ఈ సీజ్ చేసిన సిలిండర్‌లను స్థానిక హెచ్‌పీ గ్యాస్ డీలర్‌కు స్వాధీనం చేసినట్లు డీటీ వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా డీటీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్యాస్‌లను నిల్వఉంచినా, రిఫిల్లింగ్ చేసినట్లు తెలిసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం హిస్టరీ విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్న మోటపోతుల కిరణ్‌కుమార్‌కి ప్రాచీన భారతీయ విద్యా విధానంపై పరిశోధన చేసినందుకు జార్ఖండ్ నందవి రాధా గోవింద్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. పరిశోధనకు సహకరించిన గైడ్ డాక్టర్ సునీల్‌కుమార్, చతుర్వేది కిరణ్‌కుమార్‌ను అభినందించారు. కళాశాల ప్రధానధ్యా పకులు భద్రయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక, అధ్యాపకేతరులు, విద్యార్థులు డాక్టర్ కిరణ్‌కుమార్‌ను అభినందించారు.

# వ్యవసాయ బావిలో పడి యువకుడు మృతి

**మరిపెడ, జూన్28, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి ఒ యువకుడి మృతిచెందిన సంఘటన మండలంలోని లచ్చతండా పరిధిలోని అమెరియా తండాలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం.. తండాకు చెందిన గుగులోతు నాగమణి, వీరన్న దంపతుల కుమారుడు గుగులోతు కిషన్(20) పశువులను మెపేందుకు తండా చివరి వరకు తీసుకెళ్లాడు. సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి బావులన్ని గాలించగా చివరగా ధర్మారం గ్రామ శివారులోని ఊరుకుంట వ్యవసాయ బావిలో పడి ఉన్నట్లు గుర్తించారు. ఘటనకు సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# నేరాలు-దారుణాలు

## చింతలపల్లి భూతగాదాల్లో పలువురిపై కేసు నమోదు

**ఎల్కతుర్తి జూన్28 ప్రభాతవార్త:**

మండల కేంద్రలోని చింతల పల్లి భూతగాదాల్లో పలువురిపై కేసులు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సైజె.పరవేశ్ తెలిపారు. భాదితులు పిర్యాదు మేరకు మంగళవారం రాత్రి గ్రామంలో ఓ భూమి విషయంలో పర్స్పర ధాడులు చేసుకున్నారిని భలంగా గాయాలు పాలైనవారని కుటుంబ సభ్యులు ఎవరికి వారే స్వంత వాహనాల్లో వరంగల్ ఎంజిఎం హస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఇరువర్గాలపై కేసి నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## బైకుపై నుంచి పడి ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

**నర్సంపేట, జూన్ 28, ప్రభాతవార్త**

మండలంలోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి బైక్ అదుపుతప్పి పడటంతో మృతిచెందిన సంఘటన బుధవారం మధ్యాహ్నం కళాశాల సమీపంలో వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై జరిగింది. బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న సాయికిషోర్(22) ద్విచక్ర వాహనంపై వెళుతుండగా లక్నెపెల్లి వద్ద అదుపు తప్పి పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరళించగా మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడిది సూర్యపేట జిల్లా చింతల చెరువు గ్రామమని తన స్నేహితులు తెలిపారు.

## గెల్లు శ్రీనివాస్‌ను కలిసిన రజక సంఘం నాయకులు



**నడికూడ,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ గౌరవ చైర్మన్‌గా గెల్లు శ్రీనివాస్ యాదవ్ భాద్యతలు స్వీరకరించిన సందర్బంగా హిమాయత్ నగర్‌లోని టూరిజం కార్పోరేషన్ కార్యాలయంలో ఆయనకు తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల సమితి చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్,రజక సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బీఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు దుర్శెటి్ట చంద్రమౌళి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత ్కరించారు.వీరితో పాటు టూరిజం రాష్ట్ర ప్రధానకార్యదరి ్శ సబ్బు రాజమౌళి రాంనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త :**

ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ.నరసింహారావు అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులనుద్దేశించి వీసీ ఆచార్య రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో బయోటెక్నాలజీ విభాగ అంతర్జాతీయ సదస్సుకు విచ్చేసిన విదేశీ శాస్త్రవేత్తలతోపాటు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ సంయోజకులుగా వ్యవహరించారు.

### ఆర్థిక సంస్కరణలకు పితామహుడు పీవీ

ఆర్థిక సంస్కరణలకు పునాదులు వేసిన గొప్ప పరిపాలన దక్షకుడు భారత పూర్వ ప్రధాని పాములపర్తి నరసింహారావు అని ఆర్ట్స్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. బుధవారం పీవీ జయంతిని పురస్కరించుకుని కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా పీవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల సహాక రిజిష్టర్ డా.నరసింహరావు, లైబ్రేరియన్ నర్సయ్య, అధ్యాపకులు డాక్టర్ శేషు, డా.ఫిరోజ్, డా.సదాశివ్, డా.శ్రీదేవి, డా.సురేష్, డా.ఫాతిమా, డా.చారి, మోహన్ విద్యార్థులు పాల్గొన్నారు.




## వరికోల్‌లో ఘనంగా బీరన్న పండగ

### బోనాలతో పండగలో పాల్గొన్న సర్పంచ్ నిర్మల,వైస్ ఎంపిపి కుమారస్వామి



**నడికూడ,ప్రభాతవార్త:**

కురుమల కులదైవం బీరన్న పండగను హన్మకొండ జిల్లా నడికూడ మండలంలోని వరికోల్ గ్రామంలో కురుమ కులస్తుల ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.డప్పు చప్పుళ్ళతో బోనాలతో ఊరేగింపుతో గ్రామంలోని కురుమ కులస్థులు ఘనంగా బీరన్న పండగ చేసుకున్నారు.స్దానిక సర ్పంచ్ సాదు నిర్మల,వైస్ ఎంపిపి చందా కుమారస్వామి,ఉప సర్పంచ్ బత్తుల సుమలతలు బోనాలతో ఈ పండగలో పాల్గొని వరికోల్ గ్రామ ప్రజలు పాడి పంటలతో,పిల్లా పాపలతో సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బీసీ నాయకుడు కిషన్‌రావును పరామర్శించిన జిల్లా అద్యక్షుడు నాయిని భరత్



**నడికూడ,ప్రభాతవార్త:**

పరకాల నియోజక వర ్గం నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ బీసి సంక్షేమ సంఘం రైతు విభాగం నాయకుడు వరికెల కిషన్‌రావు తండ్రి వరికెల రాజీరు ఇటీవల అకాల మరణం చెందగా వరంగల్ ఉమ్మడి జిల్లా అద్యక్షుడు నాయిని భరత్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారి దేవెందర్ పటేల్ లు కిషన్‌రావును అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు.

## నేడు తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త :**

ఈనెల 29న టీఎస్ ఐసెట్ ఫలితాలను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్, కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావులు టీఎస్ ఐసెట్ ఫలితాలను 3.30గంటలకు విడుదల చేస్తారని టీఎస్ ఐసెట్ కన్వీనర్ ఆచార్య వరలక్ష్మీ తెలిపారు.

## జినోమ్ ఎడిటింగ్ అండ్ ప్లాంట్ బయోటెక్నాలజీపై అంతర్జాతీయ సదస్సు







**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త :**

జినోమ్ ఎడిటింగ్ అండ్ ప్లాంట్ బయోటెక్నాలజీ మూడురోజుల అంతర్జాతీయ సదస్సులో భాగంగా జరిగిన రెండవరోజు బుధవారం జరిగిన మూడు ప్లీనరీ సెషన్‌లో మొదటి సెషన్‌లో పూణే, సావిత్రి బాయి పూలే యూనివర్శిటీ ఆచార్యులు శీర్ష మిత్ర తన ప్రసంగంలో టమాట మొక్కలు వివిధ రకాల వట్టిదిలను తట్టుకునేలా ఉండే ప్రయోగాలను వివరించారు. ఆస్ట్రేలియా ముద్రాక్ యూనివర్శిటీ ఆచార్యులు ఆచార్య ఎంజికె జోన్స్ తన ప్రసంగంలో వాణిజ్య పరంగా క్రాప్ బ్రీడింగ్ ఉపయోగపడుతుంది. రక్తపోటు నియంత్రణకు ఉపయోగించే టమాట గురించి వివరించారు. ఉస్మానియా యూనివర్శిటీ ఆచార్యులు ఆచార్య కెవి.రావు రసంపీల్చుపురుగుల ద్వారా రక్షించబడు పత్తి, వరిపంటను గురించి వివరించారు. చీ

రెండవ ప్లీనరీ సెషన్‌లో ఆచార్య సతీష్‌కుమార్ పోషకాహార లోపాన్ని నియంత్రించడానికి పంటలో మరిన్ని పోషకాలతో ఎలా అభివద్ధి చేయాలో వివరించారు. మలేసియా మలయా యూనివర్శిటీ ఆచార్యులు జెన్నిఫర్ అన్నహరికృష్ణ ఒత్తిడిలను తట్టుకుని నిలబడే అరటి మొక్కలను గురించి వివరించారు. మూడవ ప్లీనరీ సెషన్‌లో ఆచార్య ప్రకాష్ పికుమార్ పంటల అభివృద్ధికి బయోటెక్నాలజీ పరిష్కారం అని, వలనీయత తగ్గించడం ద్వారా ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆచార్యఎంవి.రాజం, ఆచార్య ప్రశాంతమిశ్రా, కోటా శ్రీనివాస్, కేవి.సరిత, చేరాలు, డా.మాధురి, శాస్త్రవేత్తలు,పరిశోధకులు, విద్యార్థులతోపాటు విశ్వవిద్యాలయ ఆచార్యులు ఆచార్య ఎస్. రాంరెడ్డి, కృష్ణారెడ్డి, క్రిష్టోఫర్, సదానందం, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేయూ సెమిస్టర్ పరీక్షలో ఐదుగురు డిబార్

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త :**

కేయూ పరిధిలో జరుగుతున్న సెమిస్టర్ పరిక్షలలో ఐదుగురు డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా.ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

### ఈనెల 30న జరిగే కేయూ సెమిస్టర్ పరీక్ష వాయిదా..:

కేయూ పరిదిలో ఈనెల 30న జరగనున్న సెమిస్టర్ పరీక్షను జూలై 1న జరిగే టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్-4 పరిక్ష దృష్ట్యా వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి అదనపు పరీక్ష నియంత్రణ అధికారి డా.ఏ.నరేందర్ తెలిపారు. మిగతా పరీక్షల షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులేదని విద్యార్థులు గమనించాలని తెలిపారు.

# గుంతలమయంగా తాడిచర్ల కొయ్యూరు రోడ్డు

-అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణం
-పక్క మండలంలో ఘటనలో స్పందించిన వైఖరి ఉండాలి
-ప్రమాదాలకు నిలయంగా రహదారి : పట్టించుకోవాలని వేడుకోవాలి



మల్హర్‌రావు, జూన్ 28, ప్రభాతవార్త
తాడిచర్ల నుండి కొయ్యూరు వరకు ఉన్న ప్రధాన రహదారి ఉన్న ఆర్అండ్‌బి రోడ్డు పూర్తిగా అడుగడుగునా గుంతలమయంగా మారింది. మండలకేంద్రమైన తాడిచర్ల ఎంపిడిఓ కార్యాలయం నుంచి కొయ్యూర్ ప్రధాన రహదారి వరకు సుమారు 14కిలో మీటర్ల మేరకు ఉన్న ఈరహదారిపై ఎక్కడ చూసినా రోడ్డు పూర్తిగా చెడిపోయిందని పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది కాలంగా ఈగుంతలు పూడ్చే నాథుడే కరువయ్యాడంటూ ప్రయాణీకులతో పాటు పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు. తాడిచర్ల మల్లారం నుంచి నిత్యం వందలాది బొగ్గు, ఇసుక రవాణా చేస్తున్న లారీలు ఈరోడ్డు గుండా వెళ్లడంతో గుంతలు ఏర్పడ్డాయి. దీంతో తేలిక పాటి వర్షానికే రహదారి చెరువును తలపిస్తుందని ప్రయాణీకులు చెబుతున్నారు. గుంతలమయంగా మారిన రోడ్డుపై వెళ్లాలంటే ఇటు వాహనాలు చెడిపోవడమే కాకుండా నడుం నొప్పులతో ప్రజలు అల్లాడుతున్న దుస్థితి నెలకొందని టూవీలర్ వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తాడిచర్ల నుంచి కొయ్యూర్ వరకు గుంతలమయంగా మారిన ఆర్అండ్‌బి రోడ్డుకు మరమ్మతులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పలువురు ప్రయాణీకులు, ప్రజలు వేడుకుంటున్నారు.



## నకిలీ విత్తనాల పటల రైతులు అప్రమత్తంగా ఉండాలి

-కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి

మల్హర్‌రావు, జూన్ 28, ప్రభాతవార్త
నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కాటారం డిఎస్‌పి జి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వల్లెంకుంట గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద రైతులతో నకిలీ విత్తనాలు, ఎరువుల పట్ల అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో వారి వెంట కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కొయ్యూరు ఎస్‌ఐ వడ్లకొండ నరేష్, వల్లెంకుంట సర్పంచ్ శనిగరం రమేష్, పోలీస్ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా పోచమ్మ మొక్కులు

మహాముత్తారం, జూన్ 28, ప్రభాతవార్త



మండలంలో ఘనంగా పోచమ్మ తల్లి మొక్కులను నిర్వహించు కున్నారు. మండలంలో దాదా పుగా ప్రతి ఇంటి నుండి బోనంతో పాటు కోడిపిల్లలతో పాటు కుటుంబ సమేతంగా తరలి వచ్చి అమ్మవారిని వేడుకున్నట్లు ప్రకటించారు. పాడి పంటలు సమృద్ధిగా పండి వర్షాలు సమృద్ధిగా కురిసి పిల్లజెల్ల అంతా ఆరోగ్యంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ప్రతి తొలి ఏకాదశి ముందర పోచమ్మకు మొక్కులు సమర్పించు కొని వ్యవసాయ పనులు ప్రారంభం చేసుకోవ డం ఆనావాయితీగా ఉందని రైతులు పేర్కొన్నారు.

## వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం అందజేయాలి

-తాడిచర్ల వసతి గృహాన్ని తనిఖీ చేసిన అధికారి

మల్హర్‌రావు, జూన్ 28, ప్రభాతవార్త
గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యలో పాటు రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని అందేయాలని ఐటిడిఏ పోచం అన్నారు. బుధవారం మండలకేంద్రమైన తాడిచర్లలోని గిరిజన సంక్షేమ వసతి గృహన్ని వారు సందర్శించారు. విద్యార్థుల హజరు శాతం, భోజన మెనూ, వసతి గృహంలో ఉన్న విద్యుత్, తాగునీరు. వంట గది, గ్లీజర్, భవనం పగుళ్ల తదితర సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. గత ఏడాది వసతి గృహం భవనం, వంట గది భవనం, పగుళ్ల ప్యాచ్ వర్క్, మరమ్మతు పనులు



చేపట్టిన గుత్తేదారు విద్యా సంవత్సరం ప్రారంభమైన పనులు పూర్తి చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించను న్నట్లుగా తెలిపారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిపి సమ్మయ్య

కాటారం, జూన్ 28, ప్రభాతవార్త
మండలంలోని చిదినేపల్లిలో గల ప్రభుత్వ పాఠశాలను బుధవారం కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, విద్యాబోధన, విద్యా ప్రమాణాల వివరాలను ప్రధానోపాధ్యాయులు సురేష్, విద్యార్థులతో చర్చించారు. అనంతరం శిథిలావస్థకు చేరుకొని నిరుపయోగంగా ఉన్న పాఠశాల భవనాన్ని పరిశీలిం,ఇ మరమ్మతులకై రూ.2లక్షల ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్లు హామీ ఇవ్వడం జరిగింది. ఐదు తరగతులు ఒకే గదిలో నిర్వహిస్తుండడం ఇబ్బందిగా ఉందని హెచ్‌ఎం సురేష్ వినతి



చేయగా వెంటనే స్పందించి మరమ్మతులకు నిధులు మండల పరిషత్ ద్వారా కేటాయించి ఇవ్వాలని తెలిపారు. స్థానిక ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, నాయకులు కుమ్మరి అశోక్, గడ్డం కొమురయ్య తదితరులు ఉన్నారు.

## నిమ్మగూడెంలో పోలీసుల తనిఖీలు

మహాముత్తారం, జూన్ 28, ప్రభాతవార్త
మండలంలోని నిమ్మగూడెం గ్రామంలో బుధవారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా వాచ్చపోయే వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సులను తనిఖీ చేసి అనుమానితుల వద్ద నుండి క్షుణ్ణంగా వివరాలను సేకరించారు. ఈతనిఖీల్లో పోలీసు



సిబ్బంది ఉన్నట్లు తెలిపారు.






## నవాబుపేట గ్రామ పంచాయతీని సందర్శించిన డిఎల్‌పిఓ

చిట్యాల, జూన్ 28, ప్రభాతవార్త
మండలంలోని నవాబుపేట గ్రామ పంచాయతీని డిఎల్‌పిఓ సుధీర్ కుమార్ బుధవారం సందర్శించారు. గ్రామ పంచాయతీలో నిర్వహించబడుతున్న రికార్డులను తనఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధా-రత్నాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుచరిత రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటీసీ సాగర్



చిట్యాల, జూన్ 28, ప్రభాతవార్త
మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన చింతనొప్పుల దశరథం అనే మాజీ మావోయిస్టు గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ గొర్రె సాగర్, కైలాపూర్ సర్పంచ్ చింతల శ్వేత-సుమన్, మండల రైతు బంధు కో-ఆర్డినేటర్ మడికొండ రవీందర్ రావులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట మాజీ సర్పంచ్ కసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు చింతల సదానందం, రాజు తదితరులు ఉన్నారు.

## రేపటి మహాసభను విజయవంతం చేయాలి

కాటారం, జూన్ 28, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని నిరసిస్తూ రేపు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ చంద్రగిరి అశోక్, మండల ఎమ్మార్పిఎస్ నాయకులు మంతెన చిరంజీవిలు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. మండలంలోని గుండ్రాతపల్లి గ్రామంలో నూతనంగా ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటీని వేసినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఎమ్మార్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బహుబాషా కోవిధుడు గొప్ప రాజనీతిజ్ఞుడు పీవీ



ప్రభాతవార్త– హన్మకొండ:

బహుబాషా కోవిదుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, మాజీ ప్రధానమంత్రి తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు, జయంతి ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప ఆర్థిక వేత్తగా పేరు తెచ్చుకొని దేశానికి తన సేవలను అందించారని కొనియాడారు. దేశంతో పాటు కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందించిన ఆ మహనుబావుడికి తన చివరి రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవమానాలకు గురి చేశారన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ పీవీ.నరసింహారావు పట్ల ఉన్న అభిమానంతో వారి జయంతి, వర్ధంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తూ వారి కుటుంబ సభ్యులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించి గౌరవించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, పీవీ నరసింహారావు, కుమార్తె ఎమ్మెల్సీ సురభివానిదేవి, విప్ ప్రభాకర్, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, రమణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## యూనివర్సిటీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం

**- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్**

ప్రభాతవార్త– హన్మకొండ:

రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీలలో పనిచేస్తున్న డైలీ వేజ్ టైం స్కేల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను క్రమబద్ధీకరించాలని వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 1 నుండి 7 వరకు ఆందోళనలు చేపట్టనున్నట్లు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి యూనివర్సిటీల యూనియన్ గౌరవాధ్యక్షులు జె.వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో మెట్టు రవి అధ్యక్షతన రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జె.వెంకటేష్ మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర జాప్యం చేస్తుందని కనీస వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇచ్చేదానిలో నాన్చి వేత దోరణితో వ్యవహరిస్తుందని ఆయన విమర్శిం చారు. యూనివర్సిటీలకి గ్రాంట్లు తగ్గిస్తూ కేంద్ర ప్రభు త్వం యూనివర్సిటీలతో సంబంధం లేనట్లు గా వ్యవహరిస్తుందని అన్నారు. సమస్యల సాధన కోసం యూనివర్సిటీ ఉద్యోగ కార్మికులు ఐక్యంగా ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాగుల రమేష్, కే.చిరంజీవి, శ్రీనివాస్, సమ్మయ్య, దేశిని రవి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

రాయపర్తి, జూన్ 28, ప్రభాతవార్త



మండలంలోని గన్నారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఉండాటి ఉప్పలమ్మ కుటుంబాన్ని బుధవారం సోల్జర్ యూత్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి 25 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు నందనబోయిన సాంబశివ, ఉపాధ్య క్షుడు ఎన్ ప్రభుదేవా, కార్యదర్శి ఏం.వంశీ, సభ్యు లు సోమరాజు, సాంబరాజు, సాగర్, సాయి, శ్రీకాంత్, ప్రవీణ్, రాజు, మహేష్, రమేష్ పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశా నిర్దేశం



ప్రభాతవార్త– హన్మకొండ:

ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశా నిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ నరసింహారావు అని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు దివంగత మాజీ ప్రధాని, తెలుగు జాతి ముద్దుబిడ్డ కీ.శే. పీవీ.నరసింహారావు జయంతి వేడుకలు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశా నిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆర్థికవేత్త, బహుబాష కోవిధుడని ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే 1972లో భూ సంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్థను రూపుమాపి దున్నేవా డికే భూమి అని పిలుపునిచ్చాడన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్‌ఇండియా ఎస్‌సి డిపార్టు మెంట్ నేషనల్ కోఆర్డినేటర్ డా.పులి అనిల్ కుమార్, జిల్లా ఐఎన్‌టియుసి చైర్మన్ కూర వెంకట్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోటం రవీందర్, నల్ల సత్యనారాయణ, దేశిని ఐలయ్య తౌటిరెడ్డి రవీందర్‌రెడ్డి, వంశీ, బొంత సారంగం, డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ జాఫర్, తక్కలపల్లి మనోహర్, కొండ నాగరాజు, బంక సతీష్‌యాదవ్, వల్లెపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ దళిత బంధు ఇస్తాం

**-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



ప్రభాతవార్త–హన్మకొండ:

అర్హులందరికీ దళిత బంధు ఇస్తామని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. దేశమంతా తెలంగాణ వైపు చూసేలా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం అర్హులందరికీ విడతల వారీగా అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. బుధవారం హనుమకొండలోని వారి నివాసంలో ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారులు, నియోజక వర్గంలోని ఎంపిడివోలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితులకు ఆర్థికంగా బలోపేతం చేయడానికి సీఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఇంత మంచి పథకాన్ని దళితులంతా సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని సూచించారు. ఏ యూనిట్ ద్వారా వారి కుటుంబానికి మేలు కలుగుతుందో కుటుంబ సభ్యులంతా ఆలోచించి ఆ యూనిట్‌ని ఎంచుకోవాలని అన్నారు.గురువారం నుండి పరకాల, నడికుడ, ఆత్మకూర్, దామెర, గీసుగొండ, సంగెం మండలాల వారు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో, పరకాల మున్సిపాలిటీకి చెందిన వారు పరకాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో, జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 15,16,17 డివిజన్ల పరిధిలోని వారు జీడబ్ల్యూఎంసీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు.దరఖాస్తు వెంట కులం, ఆదాయం, నివాసం, రేషన్ కార్డు , ఆధార్ కార్డు కాపీలను జత చేయాలి అని తెలిపారు.ఒంటరి మహిళలు, పురుషులు, 58 సంతవ్సరాల పైబడిన వారికి ఈ పథకం వర్తించదని తెలిపారు. దరఖాస్తు దారుని ఆధార్ గుర్తింపు కార్డు స్థానిక నియోజకవర్గానికి చెందినదై ఉండాలని అన్నారు.ఒక్క కుటుంబానికి (ఒక రేషన్ కార్డు) ఒకటే యూనిట్ వర్తిస్తుందని అన్నారు. వయస్సు పైబడిన తల్లిదండ్రులు ఉంటే వారి కుటుంబంలో కుమారులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు, మాధవీలత, సురేష్, ఎంపిడిఓలు రాజేంద్రప్రసాద్, అనిత, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, వీరేశం, వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ వార్త



## ఏసీపీని అభినందించిన ఆరె సంక్షేమ సంఘం

ప్రభాతవార్త– హన్మకొండ:

సామాన్యుడి నుంచి ఉన్నత స్థానానికి ఎదుగుతూ సమాజ రక్షణలో భాగమైన పోలీస్ శాఖ విధి నిర్వాహణలో అందరి ప్రశంసలు పొందుతూ ప్రజల సుఖ సంతోషాలే లక్ష్యంగా ముందుకు సాగుతూ ఇటీవల డీఎస్పీ, ఏసీపీగా పదోన్నతి పొందిన ఆరెకుల ముద్దుబిడ్డ చల్లన్న శ్రీనివాస్‌జిని ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా కమిటీ అధనక్షుడు హింగె శివాజీ, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మోటె చిరంజీవి, జిల్లా నాయకులు కొల్లూరి కందేరావు, ముఖ్య సలహాదారు పేర్వాల లింగమూర్తి, కుడ్ల మనోహర్, రావుల తుమ్మనపల్లి రామేశ్వరరావు, కరాబు రాజేశ్వరరావు, సుకినె సుధాకర్, అంబీరు శ్రీనివాస్, సిందె చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## పురోగతిలో బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రి

**-వైద్య సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగవడం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఓపీ సేవలు, ఇన్ పేషన్స్ సేవలు, ఎన్‌సీడీ క్లినిక్ సేవలు గణనీయంగా పెరగడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో రోజుకు 30 నుంచి 40 ఉన్న ఓపీ నేడు 170 నుంచి 200 కాగా, ఇన్ పేషెంట్‌లు రోజుకి మూడు నుండి 25 మందికి చేరడం ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజలకున్న నమ్మకాన్ని తెలియజేస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని ఆయన అభినందించారు. మరింత నిబద్ధతతో పనిచేసే ఆసుపత్రికి మంచి పేరు తీసుకొని రావాలని ఆయన కోరారు. వైద్యుల అభ్యర్ధన మేరకు ఆపరేషన్ థియేటర్, అదనపు పడకలు, మార్చురీ రెన్యూవేషన్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సుమారు రెండు కోట్ల 70 లక్షలతో కొత్త భవంతి నిర్మాణానికి పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు చొరవతో నిధులు మంజూరు కాగా టెండర్ దశలో ఉన్నాయి. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని డిసిహెచ్ఎస్ డాక్టర్ జి.రవిబాబు తెలిపారు. కలెక్టర్‌ని కలిసిన వారిలో బూర్గంపహాడ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్, అనిత, హెడ్ నర్స్ శోభ, ఫార్మసిస్ట్ సురేష్, ల్యాబ్ టెక్నీషియన్ హరి, శివ, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పివి సేవలు చిరస్మరణీయం

**-కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

భారతదేశ మాజీ ప్రధాని పివి సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం తెలిపారు. బుధవారం పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో నిర్వహించిన భారతదేశ మాజీ ప్రధాని, తెలంగాణ బిడ్డ పివి నరసింహారావు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా జెట్టి లింగం మాట్లాడుతూ పివి బహుబాషా కోవిదుడని, దేశంలో భూ సంస్కరణలకు, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడని, పివి గొప్ప మేధావి అని ఎందరో నాయకులకు దార్శనికుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అందె మారుతి బాపూజీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముఖీమ్, సీనియర్ కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు షకీల్, బొడ్ల ఆనంద్, ఇబ్రహీంపట్నం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి చైతన్య, రమేష్, పడాల నర్సయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

## బక్రీద్ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన కమీషనర్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



బక్రీద్ పండుగను పురస్కరించుకుని మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్రావ్‌పేటలోని ఈద్గా వద్ద మసీదు ఆవరణలో ఆవు నుండి వెలువడే వేస్టేజ్‌ను వేయడానికి పారిశుద్ధ్య కార్మికులు తవ్విన గుంతలను మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ బుధవారం పరిశీలించారు. ఈ మేరకు కమీషనర్ మాట్లాడుతూ ఈద్గా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆవు నుండి వెలువడే వేస్టేజ్‌ను గుంతలో వేయాలని, డంపింగ్ యార్డులో గుంతలు తవ్వి వేస్టేజ్‌ను గుంతలలో పూడ్చివేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు వెస్టేజ్‌ను ట్రాక్టర్ల ద్వారా తరలించి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్, మతీన్, తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి గ్రామాన్ని మెట్‌పల్లి మండలంలోనే కొనసాగించాలని ఎమ్మెల్యేకు వినతి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



బండలింగాపూర్ గ్రామం నూతన మండల కేంద్రంగా ఏర్పాటు కానున్న తరుణంలో మేడిపల్లి(స) గ్రామంను యథావిధిగా మెట్‌పల్లి మండలంలోనే కొనసాగించాలని కోరుతూ గ్రామస్తుల సౌకర్యార్థం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు మేడిపల్లి సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ బి.రత్నాకర్‌రావులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గతంలో మేడిపల్లి గ్రామం ఇబ్రహీంపట్నం మండలంలో కొనసాగేదని, ఇబ్రహీంపట్నంకు వెళ్లడానికి రవాణా సౌకర్యం 10కిలోమీటర్ల దూరం ఉన్నందున గ్రామస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారాని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జిల్లాలు, మండలాలు, గ్రామాల పునర్విభజనలో మేడిపల్లి గ్రామంను 1 కిలో మీటరు దూరంలో ఉన్న మెట్‌పల్లి మండలంలో కలిపారాని తెలిపారు. కాగా బండలింగాపూర్ కొత్త మండల కేంద్రంగా ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో మేడిపల్లి గ్రామాన్ని బండలింగాపూర్ మండలంలో ప్రభుత్వం చేర్చడం జరిగిందని తెలిపారు. ఇట్టి బండలింగాపూర్ గ్రామానికి వెళ్లడానికి రవాణా సౌకర్యం సరిగా లేదని ప్రజలకు, సామాన్యులకు చాలా ఇబ్బందిగా ఉంటుందని మేడిపల్లికి బండలింగాపూర్ మధ్య దూరం 3 కిలోమీటర్ల మేర దూరం ఉందని మేడిపల్లి గ్రామస్థుల సౌకర్యార్థం మెట్‌పల్లి మండలంలోనే మేడిపల్లి గ్రామాన్ని కొనసాగించాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## జీవితం విరక్తి చెంది ఓ మహిళ ఆత్మహత్య

మల్లాపూర్ - ప్రభాతవార్త :



తల్లి దండ్రులు మృతి చెందడంతో జీవితంపై విరక్తి చెంది మానసిక వేదనతో ఓ మహిళ వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మల్లాపూర్ మండల కేంద్రం లో బుధవారం చోటు చేసు కుంది. వివరాళ్లోకి వెళితే...మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన ఆకుతోట గంగామణి(38)సం.లు అనే మహిళకు పది సం.ల క్రితం వివాహం కాగా మానసిక స్థితి సరిగా లేకపోవడంతో విడాకులు తీసుకోని తల్లిదండ్రుల వద్దే ఉంటున్నది. కాగా గత సంవత్సర కాలంలో గంగామణి తల్లిదండ్రులు ఇద్దరు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె ఇంకా మానసిక వేదనకు గురై జీవితంపై విరక్తి చెంది మల్లాపూర్ నుండి వడ్డేర కాలనీ వెళ్ళే దారి పక్కన గల వ్యవసాయ బావిలో గురువారం ఉదయం సమయంలో దూకి ఆత్మహత్యకు చేసుకుంది. మృతురాలి అన్న ఆకుతోట చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రధాని మోడీ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి మండలంలోని విట్టంపేట గ్రామంలో గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా ఇంటిఇంటికి వెళ్ళి కేంద్రంలో ప్రధాని మోడి అందించిన సుపరిపాలనను సంక్షేమ పథకాలను వివరిస్తూ కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా బిజెపి నియోజకవర్గ నాయకుడు సురభి నవీన్‌కుమార్, మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డిలు బుధవారం అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, మరిచిన హామీలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి అధికారంలో తేవాలని ప్రజలకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జి ఆకుల రాజేందర్, బూత్ అధ్యక్షుడు సుంకెట రాజగంగారాం, విడిసి చైర్మెన్ తిగుర్ల రాములు, బూత్ ప్రధాన కార్యదర్శులు తోకల రాకేష్, పాక భార్గవ్, సీనియర్ నాయకులు ఎర్ర రాజేందర్, చిక్యాల దామోధర్, దామ శ్రావణ్,భూక్య దేవిలాల్, జాగర్ల సతీష్, ఆరెల విష్ణు, గాజుల నరేష్, శంకర్, సాక గంగాధర్, చిగుర్ల శ్రీకాంత్, దువ్వాక వంశీ, ఆకుల వంశీ, జోగినిపల్లి గణేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్సిడిపై కంది విత్తనాల పంపిణీ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని కోజన్‌కొత్తూర్ గ్రామంలో పప్పు దినుసుల పంటలను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో జాతీయ ఆహార భద్రత పథకం కింద రైతులకు కంది విత్తనాలు, చిరు సంచులు సబ్సిడి పైన రైతులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి దీపిక మాట్లాడుతూ కంది పంటలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణ చర్యలపైన రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల మహేష్, నరేష్, ఎంఈఓ, రైతులు పాల్గొన్నారు.

## కువైట్‌లో గుండెపోటుతో వెల్లుల్ల వాసి మృతి

**-స్వగ్రామం చేరిన మృతదేహం**

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామానికి చెందిన దగ్గుల నర్సయ్య(57) కువైట్‌లో గుండెపోటుతో మృతి చెందగా...బుధవారం ఆయన మృతదేహం స్వగ్రామానికి చేరుకోగా...అంత్యక్రియలు నిర్వహించారు. కాగా నర్సయ్య గత కొన్ని సంవత్సరాలుగా జీవనోపాధి నిమిత్తం విదేశాలకు వెళుతూ..వస్తున్నాడు. డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న నర్సయ్యకు ఆదివారం గుండెపోటు రాగా మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్ళు, ఒక కుమారుడు ఉన్నాడు.

## విద్యార్థులకు పుస్తకాలు, బెడ్ షీట్స్ పంపిణీ చేసిన జడ్పిటిసి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లలో ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తుందని జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని బిసి సంక్షేమ వసతి గృహంలో 54 మంది విద్యార్థులకు బెడ్ షీట్స్, కార్పెట్లు, పుస్తకాలు, తదితర విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ చదువులు చదివి మంచి ప్రయోజకులు కావాలని, ఏదైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సహకారంతో పరిష్కారం చేస్తానని తెలిపారు. ఇక్కడ హాస్టల వార్డెన్ గుగ్లావత్ బన్సి నాయక్, ప్రధానోపాధ్యాయుడు అనిత, అనిల ్, మాజీ మార్కెట్ వైస్‌చైర్మెన్ చిట్యాల లక్ష్మణ్, ముద్దం శరత్‌గౌడ్, నాయకులు ముత్యాల నరేష్, సార శేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వర్‌రావుపేట గ్రామాన్ని మెట్‌పల్లి మండలంలోనే కొనసాగించాలని ఆర్డీఒకు వినతి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



బండ లింగాపూర్ గ్రామం నూతన మండల కేంద్రంగా ఏర్పాటు కానున్న తరుణంలో రాజేశ్వ ర్‌రావు పేట గ్రామాన్ని మెట్‌పల్లి మండలం లోనే కొనసా గించాలని కోరుతూ గ్రామ స్థులు మెట్‌పల్లి ఆర్డీఒకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ రాజేశ్వర్‌రావుపేట గ్రామాన్ని బండలింగాపూర్ నూతన మండలంలో విలీనం చేసినట్లుగా వచ్చిన వార్తలను ఖండిస్తూ బండలింగాపూర్ వద్దు-మెట్‌పల్లియే ముద్దు అంటూ రాజేశ్వర్‌రావుపేట గ్రామాన్ని ఇంతకు ముందులా మెట్‌పల్లి మండలంలోనే కొనసాగించాలని, రాజేశ్వర్‌రావుపేట గ్రామానికి అన్ని రకాల సౌకర్యాలు కల్గిన మెట్‌పల్లియే మండలంగా ఉంచాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

# బడికి పోయేందుకు బస్సు సౌకర్యం కల్పించండి..!

**-బస్సు కోసం రోడ్డెక్కిన విద్యార్థులు**

**-గంటల పాటు రోడ్డు పై బైఠాయింపు**

**-మోడల్ పాఠశాలకు వెళ్లెందుకు ఇబ్బందులు**

**-సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు వేడుకోలు**



కోనరావుపేట,ప్రభాతవార్త

మోడల్ పాఠశాలకు చదువుకునేందుకు వెళ్లెందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో, తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, విద్యార్థులు రోడ్డెక్కారు. బుధవారం కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన విద్యార్థులు బడికి వెళ్లెందుకు బస్సు సౌకర్యం కల్పించాలంటూ రోడ్డు పై బైఠాయించి, తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు పున: ప్రారంభమై పక్షం రోజులు గడుస్తున్న మండల కేంద్రం లో ఉన్న మోడల్ పాఠశా లలకు చ దువుకు నేందుకు వెళ్లెందుకు ఆర్టీసీ బస్సు లేకపో వడం, ఉన్న సమయానికి రాకపోవడంతో నిత్యం ఇబ్బందులకు గురిఅవుతున్నామని అన్నారు. పలుమార్లు పాలకులు, అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని వాపోయారు. అందుకే తమ సమస్యను తామే పరిష్కార మార్గం కోసం రోడ్డు పై బైఠాయించి, నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా వేములవాడ డిపో మేనేజన్ స్పందించి, మోడల్ పాఠశాల సమయానికి బస్సు తమ గ్రామానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కోరారు.

## ఉపాధి హామీ పనులపై గ్రామసభ నిర్వహించిన సర్పంచ్ మంజూర్

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం లొంక కేసారం గ్రామంలో ఉపాధి హామీ పనులపై బుధవారం సర్పంచ్ ఎండి.మంజూర్ ఆద్వర్యంలో సామాజిక తనిఖి చేసి గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామసభలో డిఆర్పి రమేష్ పాల్గొని నవంబర్ 2020 నుండి మార్చ్ 2023 వరకు సంబందించి ఉపాధి హామీ పథకం కింద జరిగిన 31 లక్షల పనులను ఆడిటింగ్ చేసారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అమల,ఉపసర్పంచ్ ఓదెలు,ఫీల్డ్ అసిస్టెంట్,వార్డు సబ్యులు,అంగన్‌వాడి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం లోని బేగంపేట ఎంపీటీసి మారగోని కరుణ కుమారస్వామి గౌడ్ గారి అమ్మమ్మ వేముల కిష్టమ్మ అనారోగ్యంతో మరణించగా బుధవారం రోజు వారి కుటుంబాన్ని పరామర్శించిన లొంక కేసారం సర్పంచ్ ఎండి.మంజూర్.ఈ సంధర్భంగా వారికి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## సిసిఎల్ మంజూరు చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌సి మూల్యకణ కేంద్రం ఏర్పాటు చేసినందుకు టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతురి మహేందర్ రెడ్డి టిపిటిఎఫ్ బృందం హర్షం వ్యక్తం చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 23నుండి 26వరకు 4 రోజుల పాటు జిల్లాలో మొదటి సరిగా స్పాట్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అదివారం రోజున ఉపాద్యాయిలు పాల్గొని విధులు నిర్వహించిన వారికి ప్రత్యమ్నాయముగా పరిహార సాధారణ సెలువు మంజూరు చేయాలని డిఈవో రమేకు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దుమాల రఘునాథ్ రెడ్డి అజయ్ తదితరులు పాల్గొన్నారు .

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్లా

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం రాజాపూర్ గ్రామ నివాసి సాక్షి టీవి జర్నలిస్టు తాత రాజ్ కుమార్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో భాదపడుతూ కరీంనగర్ లోని కియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి హాస్పిటల్ కి వెళ్ళి బాధితున్ని పరామర్శించి,వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పి వారు త్వరగా కోలుకోవాలని ధైర్యంగా ఉండమని కోరారు.అదేవిధంగా రామయ్యపల్లె గ్రామానికి చెందిన బావు వెంకటమ్మ ఇటీవలె మరనించగా వారి కుటుంబాన్ని పరామర్శించి,బావు ఓదెలు కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా వారు త్వరగా కోలుకోవాలని వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు.వారి వెంట ఎంపీపీ ఆరెల్ళి దేవక్క కొమురయ్య గౌడ్,బావు కత్తెరసాల,బావు చిన్న సది,బావు రవి,ఓదెలు పాల్గొన్నారు.

## అర్‌విఎం రాజీవ్ విద్యా మిషన్ ఆర్డర్ వస్త్రాన్ని టెండర్ వేయడం అన్యాయం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




అర్‌విఎం రాజీవ్ విద్యా మిషన్ ఆర్డర్ వస్త్రాన్ని టెండర్ వేయడం అన్యాయం అని సిఐటియు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ అన్నారు.బుధవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం సిరిసిల్లలో పవర్‌లూం కార్మికులకు ఉపాధి కల్పించడంలో భాగంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు స్థానిక సంస్థల రెసిడెన్షియల్ పాఠశాలలో,మోడల్ స్కూల్స్,కేజిబివిలు, వివిధ రకాల విద్యా సంస్థల చదువుకుంటున్న విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ అందించడం కోసం అవసరమైన క్లాత్ అర్‌విఎం ద్వారా అర్డర్లను అందించడం జరిగిందన్నారు. సిరిసిల్ల కార్మికులకు ఉపాధి అవకాశలు ఉన్నాయని అన్నారు. 2023,24 సంవత్సరం సంబంధించిన అర్డర్లను టెండర్ వేయడం జరిగిందన్నారు.దినివల్ల సిరిసిల్లలో కార్మికులకు ఉపాధి దూరమవుతుందని అన్నారు.మంత్రి కేటిఆర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. వస్త్ర ఆర్డర్ టెండర్ రద్దు చేయించి యధావిధిగా సిరిసిల్లో ఉపాధి చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, నక్క దేవదాస్, గుండు రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## విద్యా సంస్థల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు రిజర్వేషన్లు కల్పించాలి

కోనరావుపేట,ప్రభాతవార్త



విద్యా సంస్థల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో గల్ఫ్ కార్మికు కుటుంబాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బతుకు దెరువు కోసం ఉన్న ఊరును, కన్న తల్లిని వదిలి వెళ్లిన వలస కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రైతు బీమా, రైతు బంధు పథకాలను అందజేశాయలని కోరారు. వలస కార్మికులకు జీవిత బీమా, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్‌లతో



కూడిన సమగ్రమైనా సాంఘిక భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం తమ సానుకూలమైనా సమస్యలను వెంటనే పరిష్కరించి, గల్ఫ్ కార్మికులకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగూరి సమ్మయ్య,ప్రశాంత్, ఆకుల నాగరాజులు ఉన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే సిలిండర్ అందిస్తాం

**-డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్**

కోనరావుపేట,ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500లకే గ్యాస్ సిలిండ్ అందజేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో గ్రామ కమిటీ ఎన్నికకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మొదట పార్టీ జెండాను ఎగురవేసి, గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే తమ బతుకులు మారుతయానే ఆశపడ్డా తెలంగాణ వాసులు భంగపడ్డారని అన్నారు. అందుకే ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సబ్బండ వర్గాలు అభివృద్ధి సాధిస్తాయని ఎదురు చూస్తున్నారని అన్నారు. రైతులకు ఏకాలంలో రూ.2 లక్షల రుణామాఫీ చేస్తామన్నారు. అదేవిధంగా రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి, నిరుద్యోగంను తరిమి కొడుతామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స నిమిత్తం రూ.5 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సొంత భూమిలో డబుల్ బెడ్‌రూం నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు అందజేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడుగా చీదరవేణి ప్రభాకర్,ఉపాధ్యాక్షులుగా అలిపిరి ఆనందం,ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ షమీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా,నాయకులు ఎల్లయ్య,ప్రభాకర్‌రెడ్డి, నాగేష్,నవీన్,అనిల్,కిషన్, కరీం,దేవరాజు, నారాయణలు ఉన్నారు.

# నేరాల కట్టడి కోసమే కార్డన్‌సెర్చ్

**డోర్నకల్, జూన్28, ప్రభాతవార్త**

నేరాల కట్టడి కోసమే కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నామని మహబూబాబాద్ డిఎస్పి రమణబాబు అన్నారు. బుధవారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలపై ఆరాతీశారు. అలాగే నెంబర్ ప్లేట్లు, సరైన సర్టిఫికెట్లు లేని 49వాహనాలు, 30కేజీల బెల్లాన్ని సీజ్ చేశారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ.. కార్డన్‌సెర్చ్ ముఖ్య ఉద్దేశ్యం ప్రజలను అప్రమత్తం చేయడమే అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రయాణించే సమయంలో వాహనాల పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పివి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జడ్పి చైర్మన్ సుధీర్



**భీమదేవరపల్లి జూన్28 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో మాజీ దేశ ప్రధాని పివి నర్సింహారావు జయంతి ఉత్సవాలకు జడ్పి చైర్మన్ సుధీర్ బాబు పాల్గొని పివి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పివి బహుభాషా కోవిదుడు మహుముఖ ప్రజ్ఞాశాలి దేశ ఆర్థిక పరిస్థితులను దేశాన్ని సంక్షోభం నుండి కాపాడిన మేధావి అన్నారు. దేశ ఆర్థిక సంస్కరనల నుండి కాపాడి అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలబెట్టిన ఏకైక తెలంగాణ వాసి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పివి మదన్‌మోహన్, ఎంపిపి జక్కుల అనిత రమేష్, గ్రామ సర్పంచ్ ఆలూరు రజిత, ఉపసర్పంచ్ ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండలంలో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ జన్మదిన వేడుకలు

**భీమదేవరపల్లి జూన్28 ప్రభాతవార్త:**

మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ప్రవీన్ రెడ్డి జన్మదిన వేడులకు ఆయన స్వగృహంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులు ప్రజల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ప్రవీణ్ రెడ్డి దంపతులు కట్ చేసి అనంతరం ప్రభుత్వ ప్రైవేట్ హస్పత్రుల్లో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి సభ్యులు చిట్టెంపల్లి ఐలయ్య, ఎంసిఆర్‌పి జనరల్ మేనేజర్ రాంరెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరి లక్ష్మారెడ్డి, మంగ రాంచంద్రం, అదరి రవి, కొడకండ్ల సుధర్శన్ రెడ్డి, గుడుకందుల శంకరయ్య, డబ్బు శంకర్, చిట్కూరి రాంద్రం, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రెటరి పోచంపల్లి రాజిరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి ఆలయ హుండి లెక్కింపు

**కురవి, జూన్28, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయ హుండిని మూడు నెలలు పూర్తి అయినందున బుధవారం లెక్కించారు. స్వామి వారి హుండి ఆదాయం రూ.32,07,678 కాగా, అమ్మవారి హుండి ఆదాయం రూ. 9,89,078 రాగా మొత్తం ఆదాయం రూ.41,96,756 వచ్చినట్లు డివిజన్ ఇన్‌స్పెక్టర్ నందనం కవిత, సర్పంచ్ నూతక్కి పద్మా నర్సింహారావులు తెలిపారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**నెక్కొండ, జూన్ 28, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్ అన్నారు. రాష్ట్ర జెఏసీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఎంపిడివో కార్యాలయం ఎదుట ఎంపివో పర్వేన్‌ఖైజర్‌కి సూపరెన్టెంట్ జానకిదేవికి గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మి యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని కేటగిరి వైజ్‌గా జీతాలు ఇవ్వాలనీ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాదం శాతం 50 లక్షలు ఇవ్వాలని అందరికీ గుర్తింపు కార్డు ఇవ్వాలని సంవత్సరానికి రెండు జతలు బట్టలు, చెప్పులు కొబ్బరినూనె ఇవ్వాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి పర్మినెంట్ చేయాలని వేతనాలు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్లో కేటాయించి ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని, పీఆర్సీలో నిర్ణయించిన కనీస వేతనం 19వేలు చెల్లించాలని కారొబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కలిపించాలని కోరుతూ రాజకీయ వేదింపులు ఆపాలని డిమాండ్ చేశారు. జులై 5వ తేది వరకు సమస్యలు పరిష్కారం కాకపోతే జులై 6వ తేదిన జెసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులకు సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, కోశాధికారి బర్ల రాజు, మదర్ శ్రీను, కృష్ణ, హేమ, సంతోష్, రాకేష్, నాగేష్, హరీష్, తదితరులు గ్రామ పంచాయతీ సిబ్బందిలు పాల్గొన్నారు.

# బక్రీద్ ఏర్పాట్లను పరిశీలించిన మేయర్

## విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశం



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

బక్రీద్ పండుగను పురస్కరించుకొని కొనసాగుతున్న ఏర్పాట్లను నగర మేయర్ గుండు సుధారాణి జెమిని టాకీస్ ప్రాంతంలో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్‌లలో ఈద్గా పరిసరాలు, పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, తగిన ఏర్పాట్లు చేయాలని, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలోఉప మేయర్ రిజ్వానా షమీంమసూద్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, కల్పలత, సూపర్‌బజార్, వైస్ చైర్మన్ షఫీ, డి.ఈ రవికుమార్, ఏఈలు శ్రీకాంత్, సంతోష్, సానిటీర ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌రాజ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో వందల కోట్లు ఖర్చుపెట్టిన బీఆర్ఎస్ గెలువలేదు

## ఈటల రాజేందర్





**ప్రభాతవార్త- హన్మకొండ:**

హుజురాబాద్ ఉప ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చు పెట్టిన బిఆర్ఎస్ పార్టీ గెలువలేదని ప్రజలకు ఆయన పద్దతి రుచి చూపించేందుకు ఒక సైకోకు ఎమ్మెల్సీ ఇచ్చి నన్ను హింస పెట్టే పనిచేస్తున్నాడని హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం ఖాజీపేట రైల్వే స్టేషన్‌లో ఈటల మాట్లాడుతూ ప్రజలందరినీ, అణగారిన వర్గాల వారిని మెరిపించడం చేస్తున్నారు. ప్రెస్ వారిని కూడా భయపెడుతున్నారు. అసలే పిచ్చోడు వాడికి ప్రగతి భవన్ ఉండగా ఉంది అని నేను సైలెంట్‌గా ఉన్నా సీఎం ఆయనకు ఒక స్పెషల్ టాస్క్ ఇచ్చారని తెలిసింది. పంగిడిపల్లిలో మా మీదపడి దాడి చేశారు. ప్లాన్‌గా దాడి చేశారని పోలీసులు మాత్రం మా వాళ్లను పట్టుకపోయి కొట్టి కేసులు పెట్టారన్నారు. మొన్న జీఎల్ఆర్ టీవీ కెమెరామెన్ వీడియో తీశారని అతని కొట్టే సందర్భంలో అతని కులం ముదిరాజ్ అని చెప్పగానే వీరంగం వేశారు. ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టారు. ఈటల రాజేందర్‌ను 20 కోట్లు ఇచ్చి చంపుతామని చెప్పినట్టుగా ఆడియో ఇవన్నీ ప్రగతి భవన్ కేంద్రంగా కేసిఆర్ చేస్తున్న పనులు అన్నారు. ఈ పనులు ఆపకపోతే హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో, జమ్మికుంట గాంధీ చౌరస్తాలో చెప్పులు మెడలో వేసి తిప్పుతామని నిన్నే మా వాళ్లు చెప్పారన్నారు. నయీంకే భయపడలేదు. సాంబశివుడును చంపినప్పుడు అక్కడికి వెళ్లినప్పుడు నేను మాట్లాడుతూ నాయీంను కుక్క చావు చస్తావు అని చెప్పా. అప్పుడే అనేక బెదిరింపులకు దిగారు. అయినా భయపడలేదు. ఇప్పుడు సీఎం గార్ల చిల్లర్గాల్లతో దాడి చేయిస్తా అని అంటే భయపడుతానా అన్నారు. హుజురాబాద్‌లో జరిగే అరాచకాలపై అనేక సార్లు సీపీలకు చెప్పిన కానీ కరీంనగర్ సీపీ స్పందించలేదన్నారు. ఎమ్మెల్సీనీ వెంటనే భర్తరాఫ్ చెయ్యాలి అని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

# మాజి ఎంపి పొంగులేటిని కలసిన నెహ్రూనాయక్

**కురవి, జూన్28, ప్రభాతవార్త**

ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌ను డోర్నకల్ నియోజకవర్గ బాధ్యులు మాలోతు నెహ్రూనాయక్ ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్‌లో చేరుతున్నందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురవి మాజీ అధికార ప్రతినిధి డివై గిరి, కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు వద్దుల మహేందర్‌రెడ్డి, ఎడ్ల వెంకన్న, శ్యామల శ్రీనివాస్, మాలోతు హరిలాల్, బాదే వీరభద్రం, ముత్తిలింగం పాల్గొన్నారు.



# తమిళనాడు బీజేపీ శ్రేణులకు స్వాగతం పలికిన స్వాగతం పలికిన కరీంనగర్ జిల్లా బీజేపీ

- బూత్ స్థాయిని మరింత పటిష్టం చేసే లక్ష్యంతోనే కార్యక్రమాలు
- బీజేపీ పోలింగ్ బూత్‌ని తిరుగులేని శక్తిగా తీర్చడమే లక్ష్యం
- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్





**కరీంనగర్ ప్రభాతవార్త:** మధ్యప్రదేశ్ రాష్ట్రం భూపాల్‌లో ప్రధాని మోడీ ఆధ్వర్యంలో మేరా బూత్ సబ్ సే మస్బూత్ కార్యక్రమంలో పాల్గొని వరంగల్, ఖమ్మం, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల స్వల్ప కాలిక విస్తారకులకు కాజీపేట రైల్వేస్టేషన్‌లో ఆయా జిల్లాల పరిధిలోని బీజేపీ రాష్ట్ర జిల్లా నాయకులు కలిసి స్వాగతం పలికారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పోలింగ్ బూత్ పరిశీలన కోసం వచ్చిన తమిళనాడు బీజేపీ శ్రేణులను బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్, బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారందరిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో బీజేపీ పోలింగ్ బూత్‌ను మరింత పటిష్ట పరిచయడానికి జాతీయ నాయకత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా లోగడ అనేక కార్యక్రమాలను నిర్వహించి, వాస్తవ స్థితిగతులను తెలుసుకుందన్నారు. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల స్వల్ప విస్తారకులు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్ పరిధిలో పర్యటిస్తారని, బూత్ బలోపేతంపై దృష్టి సారిస్తారని పేర్కొన్నారు. ప్రధాని మోడీ బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ బాధ్యులు సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండాలని సూచించడం జరిగిందని, ఆ దిశగానే బూత్ కమిటీ బాధ్యులు సమాజ సేవలో రాణించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా పోలింగ్ బూత్ బలోపేతం లక్ష్యంగా బీజేపీ తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. తమిళనాడు బీజేపీ శ్రేణులు స్వల్ప విస్తారకులు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలో ప్రతి గ్రామంలో ప్రతి పోలింగ్ బూత్‌లో పర్యటిస్తారని చెప్పారు. జిల్లా బీజేపీ శ్రేణులంతా స్వల్ప విస్తారకులకు తగిన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అనంతరం తమిళనాడు నుండి వచ్చిన స్వల్ప విస్తారకులు తమకు కేటాయించిన మండలానికి, ఆయా బీజేపీ మండల అధ్యక్షులతో బయలుదేరి వెళ్లారని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం వాసుదేవ రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2023తో బిఆర్‌ఎస్ పార్టీ ఎక్స్పైరీ డేట్ అయిపోతుంది

- 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుంది - పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** పీఠభూమి ప్రాంతమైన ఈ హుస్నాబాద్ నియోజకవర్గంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు శంకుస్థాపన చేసుకోవడం జరిగంది. వీలైనంత తొందరలో టన్నెల్ నిర్మాణంతో సహా పనులు పూర్తి చేయాలని ప్రణాళిక ఉండేదని పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఆనాడు ఉద్యమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈ ప్రాంతానికి వచ్చి ఈ ప్రాజెక్టు పనులు నత్త నడకన సాగుతున్నాయని నేను కుర్చీ వేసుకొని కూర్చొని ప్రాజెక్టు కట్టిస్తానని చెప్పి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ ప్రాంత సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రిని ప్రశ్నించిన రైతుల పట్ల ఏ విధంగా విసుక్కున్నాడో అందరికీ తెలుసున్నారు. ఈ ప్రాంతాన్ని దత్తత తీసుకుంటామన్న వాళ్ళు, ఈ ప్రాజెక్టును కుర్చీ వేసుకుని కట్టిస్తామని చెప్పిన వాళ్లు ఈ ప్రాజెక్టు పూర్తి కాకపోవడానికి బాధ్యులు కాదా అని కాంగ్రెస్ పార్టీ పక్షనా ప్రశ్నిస్తున్నామని అన్నారు. ఒకపక్క నీళ్ల పండుగ, మరొక పక్క దశాబ్ది ఉత్సవాలు చేస్తున్న ప్రభుత్వం దశాబ్ద కాలం గడిచినా ఈ ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేకపోతుందని ఈ ప్రాంతరైతాంగం పక్షాన ప్రశ్నిస్తున్నాము అన్నారు. కొండమ్మ, మల్లన్న సాగర్, రంగ నాయక్ సాగర్ ప్రాజెక్టలను పూర్తి చేసిన ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ఎందుకు చిత్తశుద్ధి లేకుండా ప్రవర్తిస్తుందని అన్నారు. ఈ సంవత్సరంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎక్స్పైరీ డేట్ అయిపోతుందని, 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని అన్నారు. ప్రాజెక్టు పనితీరు ప్రగతిపై కాంగ్రెస్ పార్టీ నిరసనలు కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నా దున్నపోతపై వాన పడ్డట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. నేను ఎంపీగా ఉండి మోడల్ స్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్, ఆర్డిఓ కార్యాలయాలు లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యుడు వినోద్‌కుమార్ పదవి లేక ప్రజల మధ్య ఉండే బాధ్యత లేక ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్‌గా ఉండి, ఐదు సంవత్సరాలు ఎంపీగా ఇప్పుడు ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్‌గా ఉండి గడిచిన తొమ్మిదేళ్లలో ఈ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో నిరూపించాలని సవాల్ విసురుతున్నామన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా చేసిన ఒక సింగిల్ వర్డ్ మంచి పని చెప్పండన్నారు. అవకాశం ఉన్న ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని వ్యక్తి వినోద్‌కుమార్ అని అన్నారు. చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిపై ఆరోపణలు చేసిన వినోద్‌కుమారన ఛతీస్‌గఢ్ వెల్లి వాస్తవాలు తెలుసుకుందాం రమ్మని అంటే పత్తా లేకుండా పోయాడు. కేటీఆర్, వినోద్ కుమార్ ఛత్తీస్‌గఢ్‌విషయంలో మాటకు కట్టుబడిన వారైతే మీరు తీసుకువెళ్లండి, లేదా మాతో రండి వాస్తవాలు ప్రజలకు తెలియజేయాడానికి మేము సిద్ధం అన్నారు. 2014 నుంచి నేటి వరకు టిఆర్ఎస్ నేటి వరకు బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏమిటని, హరీష్‌రావు ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేర్చారో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కళ్ళకు కట్టినట్లుగా చూపించడానికి సిద్ధం అన్నారు. గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు పూర్తి చేయాలని ముఖ్యమంత్రితో ఏనాడూ చర్చించని వినోద్‌కుమార్, బాధ్యత లేకుండా వాడు వీడు అని మాట్లాడాతడాని అన్నారు. బలవంతంగా ఈ ప్రాంతాన్ని సిద్దిపేటలో కలిపారని, రాజకీయాలలో కాంట్రాక్టులలో పలుకుబడి మీదే, ఎన్నికలలో పెత్తనం మీదే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు వస్తారా లేక ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి ఈ ప్రాంతానికి న్యాయం చేస్తారా సమాధానం చెప్పాలని బహిరంగ సవాల్ విసిరారు.

# కంటి ఆసుపత్రికి నూతన పరికరం



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** గంగుల కమలాకర్, మంత్రి కంటి ఆసుపత్రికి కొన్న నూతన పరికరాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ పరికరం వల్ల గ్లకోమా రోగులకు పరీక్షల కొరకు ఉపయోగిస్తారు. మన్తరి ఆసుపత్రి మొత్తం కలియతిరిగి జరుగుతున్న పలు కార్యక్రమాలను చూసి అభినందించారు. చైర్మన్ కొండ వేణు మూర్తి మాట్లాడుతూ.. కట్రాక్టు ఆపరేషన్లు కాకుండా రెటిన, గ్లకోమా, మెల్లకన్ను సేవలను ఉపయోగించు కోవాలని, గ్రామాల్లో నేత్ర పరీక్ష శిబిరాలు నిర్వించ్డానికి ప్రజలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిదుర సురేష్ వైస్ చైర్మన్ డాక్టర్ మురళి ధర్‌రావు, కొల అన్నారెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు. నగర మేయర్ సునీల్‌రావు, చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

## ఘనంగా దివంగత మాజీ ప్రధాని
# పివి నరసింహారావు జయంతి

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 102వ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పీవీ నరసింహారావు చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. అపర చాణ్యకుడు, ఆర్థిక సంస్కరణల కర్త పివి నరసింహారావు అని, బుధవారం ఆయన జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని, పీవీ నరసింహారావు ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. టీపీసీసీ ఎస్సి సెల్ కన్వీనర్ వెన్న రాజ మల్లయ్య, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్‌నాయక్, నాయకులు రవీందర్‌రెడ్డి, బొబ్బిలి విక్టర్, హుస్సేన్, విద్యాసాగర్, ఇన్నారెడ్డి, గోపాల్‌రెడ్డి, నాగుల సతీష్, రమేష్, లింగమూర్తి, కుంభాల రాజకుమార్, నాగుల శివ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల వాతవారణాన్ని తలపించిన
# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ హౌజ్ ఎలక్షన్



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య దేశాలలో ఎన్నికలు కీలకంగా వ్యవహరిస్తాయని, అభివృద్ధికి చేయూతనిస్తూందని, ఎన్నికల ద్వారానే సమర్ధ పాలన కొనసాగుతుందని, ప్రజలకు కావాల్సిన వనరులు అత్యధికంగా అందజేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో ఎన్నికల ప్రోటోకాల్‌ను పాటిస్తూ ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ హౌజ్ ఎలక్షన్స్ నిర్వహణ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా హాజరై, మాట్లాడుతూ.. విద్యార్ధులకు ప్రాథమిక దశ నుండే ఎన్నికల పట్ల అవగాహన కల్పించడానికై, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికై ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సంవత్సరం సైతం రెట్టింపు ఉత్సాహంతో పాఠశాలలోని వివిధ విభాగాల కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్‌లకు ఎన్నికలు, ఎన్నికల వాతావరణం కల్పించే విధంగా నిర్వహించడం కొనసాగిందని చెప్పారు. పాఠశాలలోని తేజస్, సరస్, ధృవ, లక్ష్య విభాగాలకు బాలబాలికలకు వేరువేరుగా ఎన్నికల పోటీలను నిర్వహించడం జరిగిందని తెలుపతూ విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపడానికై, శక్తి సామర్థ్యాలను పెంపొందించడానికై ప్రత్యేకంగా సామాజిక స్పృహను కల్పించడానికై ఎన్నికలను అట్టహాసంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రారంభానికి ముందు డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి విద్యార్థులకు ఎన్నికల విశిష్టత, ఓటు హక్కు నిర్వర్తించే తీరు స్పష్టంగా తెలియజేశారు. పాఠశాలలోని తేజస్, సరస్, ధృవ, లక్ష్య విద్యార్థులు నాయకత్వ లక్షణాలను బలపర్చడానికై ప్రత్యేక నాటికను రూపొందించి ప్రదర్శించి సభికులను అహుతలను చేశారు. సుమారు 250 మంది ఔత్సాహికులు వారి ఉత్సహాన్ని ప్రదర్శించి పోటీలో పాల్గొని కేటాయించిన గుర్తులను ప్రచారం చేసుకొని ఓట్లను అభ్యర్తించారు. ప్రత్యేకంగా వారు ప్రదర్శించిన ఓటు - విలువైన హక్కు, ఓటు వేయకపోతే కోల్పోతాం - మన హక్కు నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా జగన్నాథ రథయాత్ర

- పాల్గొన్న మంత్రి గంగుల, మేయర్ సునీల్

**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త** కరీంనగర్ బుధవారం తెలంగాణ చౌక్‌లో ఇస్కాన్, ప్రజ్ఞా భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ రథయాత్ర వైభవంగా జరిగింది. వందలాది మంది రథాన్ని లాగి భక్తిని చాటుకున్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు నిర్వాహఖ సంస్థల బాధ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు.



# నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఒక్క డబుల్ బెడ్‌రూం అందిచని ప్రభుత్వం

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ నియోజకవర్గంలో ఇప్పటివరకు నిరుపేదలకు ఒక్క డబుల్ బెడ్‌రూంను కూడా ప్రభుత్వం అందించలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి మూషం రమేష్ అన్నారు. వేములవాడ నియోజకవర్గం సిపిఎం కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇల్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇస్తామని ముఖ్యమంత్రి నుండి మొదలుకొని ఎమ్మెల్యే వరకు అందరూ ప్రకటించుకోవడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి కూడా అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకు 9 ఏళ్ల పాలనలో వేములవాడ నియోజకవర్గంలో ఏ ఒక్క ఇల్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం అందించిన పాపాన పోలేదన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి డబుల్ బెడ్‌రూంలకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరీ చేయించుకోకపోవడం ఎమ్మెల్యే పనితీరుకు నిదర్శనమన్నారు. తెట్టెకుంటలో డబుల్ బెడ్‌రూం కొరకు స్లాబ్ పోసి పూర్తి కాకపోవడంతో కూలిపోయే దశకు చేరుకున్నాయని, టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఆశలు చూపి ఎన్నికల్లో ఓట్లు దండుకోవడం అలవాటుగా మారిందన్నారు. ఈ వైఖరి ఇలాగే కొనసాగితే రాబోయే ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జూలై 5 నుండి ఇల్లులేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇవ్వాలని వేములవాడ ఆర్డీవో కార్యాలయం వద్ద భారీ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఇట్టి ధర్నాకు వేములవాడ నియోజకవర్గంలోని డబుల్ బెడ్‌రూం రానివారు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్లారెడ్డి, మల్లారపు ప్రశాంత్, గురజాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బిపెడ్ ఈవెంట్స్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థిని సత్కరించిన పీటీలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



ఎస్ఆర్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో గత నాలుగు నెలల నుండి కోచింగ్ తీసుకొని మంచి నైపుణ్యత సంపాదించుకొని ఇటీవల జరిగిన బిపెడ్ ఈవెంట్స్‌లో తెలంగాణలోనే 27వ ర్యాంకు సాధించి మంచి ప్రతిభ కనబరిచిన రగుడు గ్రామానికి చెందిన విద్యార్థి మేక ప్రదీప్‌ను వాలీబాల్ ఫ్రెండ్స్, పీటీలు సిరిసిల్ల పట్టణంలోని మినీ స్టేడియం రాజీవ్ నగర్‌లో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రతిభ ఉన్న విద్యార్థులను ఇంకా తయారు చేస్తామని పేర్కొన్నారు. మా దగ్గర మంచి కోచింగ్ తీసుకొని బిపెడ్‌లో ప్రదీప్ రాణించడం అభినందనీయమన్నారు. పోలీసు జాబ్ కొట్టాలనే వారికి కూడా మంచి శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఎస్ఎస్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో పిల్లలను చేర్పిస్తే మంచి నైపుణ్యత, దేహధారుఢ్యం, ఆరోగ్యం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీటీలు, వాలీబాల్ ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పివి జయంతి వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త :**

బహుభాషా కోవిదుడు, సంస్కరణల రథసారథి, తొలి తెలుగు ప్రధానమంత్రి పివి నరసింహారావు 102వ జయంతి వేడుకలను చందుర్తి



ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పివి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వికుర్తి లక్ష్మినారాయణ మాట్లాడుతూ బహుభాషా కోవిదుడు, బహుముఖ ప్రజ్ఞాలి, నిరంతర అధ్యయనశీలి, సంస్కరణ రథసారథి దక్షిణ భారతదేశ తొలి తెలుగు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు అని కొనియాడారు. పదవుల కోసం పాకులాడకుండా సమున్నత వ్యక్తిత్వంతో జీవించిన రాజనీతిజ్ఞుడు అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు వేగు చుక్కగా మహోత్తర శక్తిగా భారతావని ఎదగడానికి నిరంతర సంస్కరణలతో జీవం పోసిన ధీశాలి పీవీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, రవి, చంద్రకళ, మమత, స్వప్న, భూజ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్యాలలో బిజెపి ఇంటింటి ప్రచారం

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు మల్యాల గ్రామంలోని బూత్ అధ్యక్షులు బూత్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలన గురించి, కేంద్ర ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లోకోజీ సతీష్, పత్తిపాక శ్రీనివాస్, రాజు, పాటి సుధాకర్, శంకర్, మధు, అశోక్, రమేష్, నాగరాజు, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన ఎస్పీని ఘనంగా సన్మానించిన రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం

**వేములవాడ, ప్రభాతవార్త :**

ఎస్పీగా పదోన్నతి పొంది మొదటిసారిగా రాజన్నను దర్శించుకున్న



కరీంనగర్ అడిషనల్ డిసిపి జి.చంద్ర మోహన్‌ను రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల చంద్రశేఖర్, సిరిగిరి శ్రీరాములు పాల్గొని చంద్రమోహన్‌కు అభినందనలు తెలిపారు.

# ఘనంగా ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త :**




బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలో బిజెపి నేతలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రతాప రామకృష్ణను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



11వ విడత రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో వేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు తంగళపల్లి మండలంలోని టెక్స్‌టైల్ పార్కు గేటు వద్ద బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ యూత్ నాయకుడు సిలివేరి చిరంజీవి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ప్రతిష్టాత్మకంగా రైతుబంధు పథకాన్ని తీసుకువచ్చి రైతులకు మేలుకు కృషిచేస్తుందన్నారు. సంవత్సరానికి ఎకరాకు రైతుకు పదివేల రూపాయల పంట పెట్టుబడి సాయం అందిస్తున్న గొప్ప ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. రైతును రాజు చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా కూడా ఇంత గొప్ప పథకం లేదని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో రైతు సెల్ మండల ఉపాధ్యక్షుడు కొక్కిరాల ఆగంరావు, సీనియర్ నాయకుడు శాగ దేవేందర్, ఇమ్మనేని అమర్‌రావు, పయ్యావుల వినయ్, చెన్నమనేని రాజేశ్వరరావు, శ్రవణ్, ఎండీ బాషుమియా, షాదుల్లా, భూమయ్య, రవి, మల్లేశం, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటిన ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి

## - అనాథలైన అన్నా చెల్లెలకు ఆర్థికసాయం అందజేత

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండల కేంద్రంలో కిరాయి ఇంట్లో ఉంటూ కుటుంబంలో పెద్ద దిక్కులు అయిన తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు అన్నా చెల్లెకు ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి బుధవారం ఐదు వేల రూపాయల ఆర్థికసాయం అందించి తన మానవత్వాన్ని చాటారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ అనాథలుగా మారిన అన్నా చెల్లెలు బత్తిని సాయికుమార్, గాయత్రిలకు అండగా ఉండి సాయం అందిస్తామన్నారు. అనంతరం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న మాట్లాడుతూ అనాథలుగా మారిన ఇద్దరు పిల్లల విషయాన్ని మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి డబుల్ బెడ్‌రూం మంజూరయ్యేలా చొరవ తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, వార్డు మెంబర్ రెడ్డి పర్శరాములు, మ్యాన నాగరాజు, జొర్రీగల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ సహకారంతో మండల వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధి

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి జడ్పి నిధులు ఐదు లక్షల రూపాయలతో జడ్పిటిసి పూర్మాని మంజుల రామలింగారెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మంజుల మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ సహకారంతో మండల వ్యాప్తంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

# ముత్తిరెడ్డిని విమర్శించే అర్హత కొమ్మూరికి లేదు

*బచ్చన్నపేట, జూన్ 28 (ప్రభాతవార్త) :* ఎంతో చరిత్ర కలిగిన చేర్యాల నియోజకవర్గం గల్లంతు కావడానికి కారణమైన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదని జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు ఇరి రమణారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండలకేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేర్యాల ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగిందని, ఈ సమయంలో నియోజకవర్గాన్ని కాపాడేందుకు కొమ్మూరి ప్రయత్నం చేయలేదన్నారు. పైగా జనగామ నియోజకవర్గం అయ్యేందుకు ఆయన సహకరించారని ఆరోపించారు. ముత్తిరెడ్డిని ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక ముత్తిరెడ్డి కుటుంబ సమస్యలను రాజకీయానికి వాడుకోవడం సిగ్గుచేటన్నారు. పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు జట్టుకట్టి ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్నారని, వారి చిట్టా తమవద్ద ఉందని త్వరలో ఆధారాలతో సహా బయటపెడుతామన్నారు. తుల్జాభవానిరెడ్డి పేరిట రిజిస్ట్రేషన్ చేయబడిన పట్టా భూమిని చేర్యాల మున్సిపాలిటీకి ఇవ్వడాన్ని బీఆర్ఎస్ స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కొంతమందితో జట్టుకట్టి ఎమ్మెల్యేపై బురద జల్లిస్తూ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతాప్‌రెడ్డి సొంత గ్రామమైన నరసాయపల్లిలో ఎస్సీల భూమిని తక్కువ ధరకు కొనుగోలు చేసి పేదలకు ఇండ్లస్థలాలు ఇస్తానని చెప్పి మోసం చేసి ఎక్కువ ధరకు బినామీల ద్వారా అమ్ముకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. పదవికోసం పార్టీలు మారే వ్యక్తిగా పేరుగాంచిన కొమ్మూరిని చేర్యాల ప్రజలు రానున్న రోజుల్లో తరిమికొట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో గంగం సతీష్‌రెడ్డి, నాగజ్యోతి కృష్ణంరాజు, బొడిగం చంద్రారెడ్డి, మాసపేట రవీందర్‌రెడ్డి, కోనేటి స్వామి, రాజనర్సయ్య, గూడ సిద్దారెడ్డి, పందిపెల్లి సిద్దిరాంరెడ్డి, వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, షబ్బీర్ అహ్మద్, కరుణాకర్, వినోద్, ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.



# ఎర్రబెల్లి దయాకర్‌రావు చేసిన అభివృద్ధి శూన్యం



*కొడకండ్ల, జూన్ 28 (ప్రభాతవార్త) :* మండలకేంద్రంలో బుధవారం గ్రామపంచాయతీ, గ్రంథాలయ భవనం ప్రారంభించడానికి వచ్చిన మంత్రి దయాకర్‌రావును మండల కాంగ్రెస్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. ఈసందర్భంగా మండల, నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సురేష్, రాజేష్ మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూంలు కొన్ని మాత్రమే పూర్తి చేశారని నిర్మాణం పూర్తయి ఏళ్ల గడుస్తున్నా లబ్దిదారులకు అందలేదన్నారు. బయ్యన్నవాగుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తికాలేదని, మండలకేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూమి 100సర్వే నంబర్‌లో భూములు కబ్జాలకు గురయ్యాయన్నారు. రంగాపురం నుంచి అవుతాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పనులు ఆగిపోయాయని, మండలకేంద్రంలో 30పడకల ఆస్పత్రి మండలకేంద్రానికి రాలేదని, చెన్నూరు రిజర్వాయర్ పనులు ఏళ్లుగడుస్తున్నా పూర్తికాలేదన్నారు. మండలకేంద్రంలో క్రీడాప్రాంగణం పనులు నేటికీ పూర్తికాలేదని, నియోజకవర్గ కేంద్రంలోఏకైక సబ్‌రిజిస్టర్ ఆఫీస్ మండలకేంద్రంలో ఉన్న భవనం నిర్మాణ పనులు సగంలోనే నిలిచిపోయాయన్నారు. పాతరోడ్లకు పూతవేయడం తప్ప కొత్తలింకు రోడ్లు వేసిన దాఖలాలు లేవన్నారు. నియోజకవర్గ ప్రజలు ఏకమై స్థానికేతరుడైన ఎర్రబెల్లి దయాకర్‌రావును వచ్చే ఎన్నికల్లో తగిన బుద్దిచెప్పాలని కోరారు. ధరావత్ సురేష్‌నాయక్, సోమనర్సయ్య, ధరావత్ రాజేష్‌నాయక్, రవీందర్, యాకన్న, వంశీకృష్ణ, మనోహర్, శ్రీనివాస్, వెంకన్న, హరిచందర్, హరగోపాల్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను విమర్శించే స్థాయి శ్రీహరికి లేదు

*స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 28 (ప్రభాతవార్త) :* ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జఫర్గఢ్ మండలకేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ దేవాదుల పునాది తాను వేసినట్లు దాని తరువాత అసలు కాంగ్రెస్ పార్టీ నిధులు కేటాయించకుండా పక్కనపెడితే కేసీఆర్ నాటకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో మొత్తం పనులు చేసినట్లు మాట్లాడడం సరికాదని యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి విమర్శించారు. బుధవారం దిలీప్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఒక విషయం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని గతంలో ఆయన నీటిపారుదల శాఖమంత్రిగా ఉండి శంకుస్థాపన చేసి ఒక తట్టమట్టికూడా ఎత్తిపోయనటువంటి చరిత్ర కడియందని నియోజకవర్గ ఎమ్మెల్యే పదిరోజుల కిందట జరిగిన వారి పార్టీ సమావేశంలోనే చెప్పడం జరిగిందన్నారు. అప్పటి టీడీపీ ప్రభుత్వం దేవాదుల పనులను పక్కనపెడితే తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో దాదాపుగా పనులు పూర్తికావడం జరిగిందని గుర్తుపెట్టుకోవాలన్నారు. ముఖ్యంగా ఈ నియోజకవర్గానికి సంబంధించి ధర్మసాగర్, స్టేషన్‌ఘన్‌పూర్, అశ్వరావుపల్లి, నవాబుపేట, మల్లన్నగండి ఇంకా ఇప్పుడు ఉన్న జనగామ జిల్లాలోని రిజర్వాయర్లన్నీ కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడే 95శాతం పనులు పూర్తయ్యాయనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. కడియకు నిజంగా నిజాయితీ ఉంటే ఈ ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందో ఈ రిజర్వాయర్‌లకు గత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులు విడుదల చేసిందో అధికార లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌పార్టీని విమర్శించేస్థాయి కడియంశ్రీహరికి లేదని, కేవలం బీఆర్ఎస్‌పార్టీలో తన ఉనికి కాపాడుకోవడంకోసం టికెట్ ప్రయత్నంలో భాగంగా స్థాయి దిగజార్చుకునే విమర్శలు చేయడం మంచిదికాదన్నారు. సమావేశంలో జులుకుంట్ల శిరీష్‌రెడ్డి, బస్వగాని అనిల్, నాయకులు పాల్గొన్నారు.



## పాలకుర్తి వార్త

### నేలపోగులలో ఆన్‌లైన్ యూత్ కాంపిటీషన్ కార్యక్రమం

*లింగాలఘణపురం, జూన్ 28 (ప్రభాతవార్త) :*



లింగాలఘణపురం మండలం నేలపోగుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ యూత్ కాంపిటీషన్ కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, జిల్లా నాయకులు లింగాలఘణపురం జడ్పీటీసీ కాంటెస్ట్ అభ్యర్థి పొరెడ్డి మల్లారెడ్డి, నేలపోగుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేరబుడ్డి ఆగారెడ్డి, నేలపోగుల ఉపసర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, జోగురాజు, రామ్మూర్తి, ప్రదీప్‌రెడ్డి, ఎల్లన్న, నాగబండి సంతోష్, యాదవరెడ్డి, జనగాం ఉపేందర్, ఆకుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

### వంగాలపల్లి ప్రాథమిక పాఠశాలకు సీలింగ్‌ఫ్యాన్ బహుకరణ

*చిల్పూర్, జూన్ 28 (ప్రభాతవార్త) :* మండలంలోని వంగాలపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాన్సుందర్‌కి స్కూల్ టీచర్ మాధవికి సర్పంచ్ ఆరూరి ప్రణీత ప్రదీప్‌కుమార్ చేతుల మీదుగా సీలింగ్ ఫ్యాన్ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చిట్యాల దయాకర్, ఉపసర్పంచ్ ఆమంచరవి, అంగన్‌వాడీ టీచర్ ఆర్కాల భాగ్యలక్ష్మీ, ఎలక్ట్రిషియ్ మహ్మద్, గోరేమియా, తిరుమల్‌రెడ్డి, పంచాయతీకార్యదర్శి పాల్గొన్నారు.

### చూడలేని కళ్లులేని కబోదీలు కాంగ్రెస్‌నాయకులు

*కొడకండ్ల, జూన్ 28 (ప్రభాతవార్త) :* మండలకేంద్రంలో బుధవారం మంత్రి దయాకర్‌రావుకు వినతిపత్రం అందచేస్తాం అనడంతో మంత్రి రోడ్డుపై కాన్వాయ్ ఆపగా దానిని కాంగ్రెస్‌నాయకులు కాన్వాయ్‌ని అడ్డుకున్నాం అని చెప్పుకోవడం సిగ్గుచేటని డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు సింధె రామోజీ మాట్లాడుతూ ప్రతి గల్లీలో సీసీరోడ్డు, ఇంటింటికి మంచినీళ్లు, బయ్యన్నవాగుపై తొమ్మిదికోట్లతో పనులు జరుగుతాయని కాంట్రాక్టర్ చనిపోవడం వలన కొంచెం ఆలస్యం అవుతుంది కానీ త్వరలోనే పూర్తవుతుందన్నారు. కానీ కాంగ్రెస్ కాలంలో వాగులో పడిచనిపోయినా పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ పసునూరి మధుసూదన్, మార్కెట్ చైర్మన్ పేరం రాము, ఎంపీటీసీలు కుందూరు విజయలక్ష్మీ, అమరేందర్‌రెడ్డి, అందె యాకన్న, దేశగాని సతీష్‌గౌడ్ పాల్గొన్నారు.

### పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్‌కు సన్మానం

*బచ్చన్నపేట, జూన్ 28 (ప్రభాతవార్త) :* డీసీసీబీ ఆధ్వర్యంలో పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్‌ను సన్మానించారు. బుధవారం అత్యుత్తమ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంగా ప్రగతి సాధించినందుకు గాను సహకార సంఘం చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్‌ను వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు సన్మానించారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# గ్రూప్ 4 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**29 కేంద్రాల్లో 7482 మందికి పరీక్షలు**

**జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా**

*భూపాలపల్లి, జూన్28, ప్రభాతవార్త*

జిల్లాలో జూలై 1న నిర్వహించే గ్రూప్ 4 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరతో కలిసి సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జూలై 1న టిఎస్‌పిఎస్‌సి ద్వారా నిర్వహించే గ్రూప్ 4 పరీక్షలకు జిల్లాలో నియమ నిభంధనల మేరకు పకడ్బందిగా ఏర్పాట్లు చేసి అభ్యర్థులు సజావుగా పరీక్షలు రాసేవిధంగా చూడాలని, ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జూలై 1న ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 12.30 వరకు మొదటి పేపర్,




మద్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండవ పేపర్ ఉంటుందని, జిల్లాలో 29 సెంటర్‌లలో 7482 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. టిఎస్‌పిఎస్‌సి గైడ్ లైన్స్‌ను ప్రతి ఒక్కరు చదివి నిభంధనలు పాటించాలని, లైజనింగ్ అధికారులు, చీఫ్ సూపరెండెంట్‌లు పరీక్షా కేంద్రాలకు ముందుగా సందర్శించి త్రాగునీరు, విద్యుత్, సీసీ కెమెరాలు, మౌళిక వసతులను సరి చూసుకోవాలని, పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్‌లను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఆశ, ఏఎన్ఎంలను ఉంచాలని, పోలీస్ బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాలకు వెళ్లే అభ్యర్థులను క్షున్నంగా తనిఖీ చేసి పంపాలని, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని, అభరణాలు ధరించి రావద్దని, పరీక్ష రోజు చెప్పులు ధరించాలని సూచించారు. గ్రూప్ 4 పరీక్ష నిర్వహణ అత్యంత పటిష్టంగా జరగాలని, చిన్న తప్పుకు కూడా ఆస్కారం లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రంలో ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్ అదనంగా 10శాతం సిబ్బందిని సిద్దంగా ఉంచాలని ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరికి ఐడెంటిటి కార్డు ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సెల్‌ఫోన్ బద్రపరచే సదూపాయం కల్పించాలని, పరీక్షకు 15 నిమిషాల ముందు గేట్‌లను మూసివేయాలని, అనంతరం ఎవరిని లోపలికి అనుమతించరాదని పేర్కొన్నారు. ఈ సమీక్షలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, చీఫ్ సూపరెండెంట్‌లు, లైజనింగ్ అధికారులు, తహసీల్ధార్‌లు, ఎంపిడివోలు పాల్గొన్నారు.

## ఈనెల 30న నిరాహారదీక్ష

*భూపాలపల్లి, జూన్28, ప్రభాతవార్త*



సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 30న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు వైఎస్సార్‌టీపీ జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ వెల్లడించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి కంపనీలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆద్వర్యంలో దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. పాలక ప్రభుత్వాలు గని కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మెడికల్ అన్‌ఫిట్ దందాపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి ప్రాంతంలో సింగరేణి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో చేపట్టే దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్, మధుకర్‌రెడ్డి, సుదర్శన్, రమేష్, ప్రశాంత్, కిరణ్, సుధీర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 1 నుండి ఆపరేషన్ ముస్కాన్ 9

*భూపాలపల్లి, జూన్28, ప్రభాతవార్త*




తప్పిపోయిన చిన్నారులు, వీధి బాలలు, బాల కార్మికులు, మానవ అక్రమ రవాణకు గురైన చిన్నారులు, బిక్షాటనలో ఉన్న చిన్నారులను గుర్తించటం కోసం జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ 9 స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం పోలీస్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలసి ఆపరేషన్ ముస్కాన్ స్పెషల్ డ్రైవ్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానవ అక్రమ రవాణ నిరోదక విభాగ ఇంచార్జీ ఇన్స్‌పెక్టర్ పులి వెంకట్, ఎస్ఐ ఉర్మిళ, సిడబ్ల్యూసి మెంబర్ దామోదర్, డిటీ సౌజన్య, డాక్టర్ అన్వేషిని, డీఈఓ రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి బాధ్యతను పెంచుతుంది

*భూపాలపల్లి, జూన్28, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల సీఐ నుంచి డీఎస్పీగా పదోన్నతి పొందిన జానీ నర్సింహులు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన జానీ నర్సింహులును ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదోన్నతి అనేది మరింత భాద్యతను పెంచుతుందని, నిజాయితిగా అంకిత భావంతో పనిచేస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## ప్రేమ్స్ ఫౌండేషన్ ఆద్వర్యంలో విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

*భూపాలపల్లి, జూన్28, ప్రభాతవార్త*



ప్రేమ్స్ ఫౌండేషన్ ఆద్వర్యంలో జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాల పల్లి మండలం ఆముదా లపల్లి మండల పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులకు బుధవారం స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్స్ ఫౌండేషన్ అద్యక్షులు నిమ్మల దశరథం మాట్లాడుతూ ఫౌండేషన్ ఆద్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, పలకలు, స్టేషనరీ వస్తువులను అందజేశామన్నారు. ఫౌండేషన్ ఆద్వర్యంలో మరో 30 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్టేషనరీ అందజేస్తామని ప్రకటించారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఫౌండేషన్ నిర్ణయించిందని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో చదువుతున్న వారిని గుర్తించి ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపడతామని వెల్లడించారు. ఫౌండేషన్ సభ్యులు క్యాతం అనిల్‌కుమార్, సౌజన్య, సుకన్య, మాలతి, పాఠశాల హెచ్‌ఎం చల్ల సతీష్, అంగన్‌వాడీ టీచర్ పద్మ, గ్రామస్తులు రమేష్, యాకారావు, సురేష్ పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజి ప్రొఫేసర్‌లకు క్వార్టర్స్ కేటాయింపు

*కోల్‌బెల్ట్, జూన్28, ప్రభాతవార్త*



భూపాలపల్లిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మెడికల్ కాలేజిలో బోదించడానికి నియమితులైన ప్రోఫేసర్‌లకు సింగరేణి రామప్ప కాలనీలోని క్వార్టర్స్‌లో మూడు బ్లాకులను బుధవారం కేటాయించి అప్పగించటం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావు కలసి క్వార్టర్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్వార్టర్స్‌లో మౌళిక సదూపాయాలను కల్పించాలని సింగరేణి యాజమాన్యంను కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ రాజు దేవుడే తదితరులు పాల్గొన్నారు.

# మహిళ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడి సర్కార్

*భూపాలపల్లి, జూన్28, ప్రభాతవార్త*

మహిళ వ్యతిరేక విధానాలను కేంద్రంలోని మోడి సర్కార్ అవంబిస్తున్నదని ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ ఉపాద్యక్షురాలు నలుగంటి రత్నమాల ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మల్లు స్వరాజ్యం స్మారక భవనంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ప్రధమ మహాసభకు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడి సర్కార్ తమ పాలనలో మహిళా వ్యతిరేక విధానాలు అవలంబించటం సిగ్గుచేటని అన్నారు. మోడి పెద్ద నోట్లను రద్దు చేసి నల్లదనంను బయటకు తీసి జీరో అకౌంట్‌లలో 15 లక్షల రూపాయలు వేస్తామని విస్మరించిందని అన్నారు. ఇంటి స్థలం ఉన్న పేదలకు 10 లక్షల రూపాయలతో ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయలేదన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మాట ఇచ్చి




మహిళా రాష్ట్రపతిని పార్లమెంట్ ప్రారంభానికి పిలవకపోవటం మహిళా వ్యతిరేక విధానాలకు నిదర్శనమని అన్నారు. అనంతరం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అద్యక్షురాలుగా విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా యేసు ప్రీతి, ఉపాద్యక్షరాలుగా ముక్కెర శ్రీలత, గంట రజిత, బౌతు రజిత, రాజేశ్వరి, సహాయ కార్యదర్శిగా బండి సరిత, కందికొండ అన్నపూర్ణ, సారమ్మ, దాట్ల రజిత, కోమలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, నాయకురాల్లు రజిత, పద్మ, వల్లపు లక్ష్మి, షాన్వి, రజనీ, స్వాతి, రోజా, ఉషారాణి, బందు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# రైతుపంట రుణాలను మాఫీ చేయాలి

*గార్ల, జూన్28 (ప్రభాతవార్త):*

రైతులు పంటలు పండించుటకు తీసుకున్న పంటరుణాలను వెంటనే మాఫీ చేయాలని సిపిఐ రాష్ట్రకమిటి సభ్యులు, వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ మండల కమిటి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంకు ఎదుట పంటరుణాలు మాఫి చేయాలని దర్నా కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతు రైతు తీసుకున్న లక్షరూపాయలు పంటరుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని ఇప్పటికి అమలుకు నోచుకోలేదని అన్నారు. పంటరుణాలను మాఫజ చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పంటల సీజన్ ప్రారంభమైందని తీసుకున్న రుణాలు మాఫి కాక కొత్తరుణాలు ఇవ్వకపోవడంతో రైతు గుండె నిబ్బరంగా లేక దిగాలు పడుతున్నాడని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తీసుకున్న




రుణాలను మాఫి చేసి కొత్తరుణాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు రాగం రమేష్, ధరావత్ వీరన్న, సింగు, రమేష్, కట్టెబోయిన పిచ్చయ్య, సుధాకర్‌రెడ్డి, మాగం రంగయ్య, యశ్వంత్, తదితరులున్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# ఘనంగా పీవీ నర్సింహారావు జయంతి వేడుకలు



*నర్సంపేట, జూన్ 28, (ప్రభాతవార్త*

భారతదేశ ప్రధానమంత్రి స్వర్గీయ పీవీ నర్సింహారావు 102వ జయంతి వేడుకలను బుదవారం లక్నేపెల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎస్ఐ సురేష్ పీవీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొడిశాల రాంబాబు, రామవరం సర్పంచ్ కొడారి రవి, గ్రామంలోని ముఖ్యులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో....

స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నర్సింహారావును ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో బుదవారం పీవీ నర్సింహారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి 9వ ప్రధాన మంత్రిగా చేశారన్నారు. బడుగు బలహీణ వర్గాల కోసం నిరంతరం పాటుపడ్డాడన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, సుకుమార్, సోమారాణి, సురేష్, కోటి, కిరణ్, రమేష్, బషీర్, వీరేందర్, కర్ణాకర్, కృష్ణమూర్తి, సందీప్, లక్ష్మణ్, సునిత, సతీష్, ప్రేమలత, శేఖర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు ట్యాబ్‌ల పంపిణీ



*టేకులపల్లి, (ప్రభాతవార్త):*

మండల పరిధిలో గల వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు టేకులపల్లి హైస్కూల్ ప్రాంగణంలో జిల్లా సెక్టోరియల్ అధికారుల నాగరాజశేకర్,సతీష్‌ల పర్యవేక్షణలో మండల విద్యాశాఖ అధికారి రాంసింగ్ చేతుల మీదుగా ట్యాబ్‌లను బుధవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పాఠశాలలో ట్యాబ్‌ల పంపిణి మంచి కార్యక్రమం పాఠశాలల నుండి రిపోర్ట్‌లు త్వరగా అందుతాయని ఉపాధ్యాయులకు చాల వరకు పనిభారం తగ్గుతుందని పేర్కొన్నారు.మండల వ్యాప్తంగా 67 ట్యాబ్‌లను పంపిణి చేసినట్లు తెలిపారు. జిల్లా సెక్టోరియల్ అధికారులు ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అధికారి మోహన్,మండల విద్యాశాఖ అధికారి రాంసింగ్, ప్రధానోపాధ్యాయులు,విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పివి నర్సింహారావు 102వ జయంతి వేడుకలు



*కురవి, జూన్28, (ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేందర్‌కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరనలో మాజీ ప్రధానమంత్రి పివి నర్సింహారావు 102వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజేందర్‌కుమార్ మాట్లాడుతూ.. దేశానికి, తెలంగాణకు పివి నర్సింహారావు చేసిన సేవలు మరువలేనివన్నారు. దేశ రాజకీయాలలో ఉన్న వ్యక్తులకు ఆయన స్ఫూర్తిదాయకం అన్నారు. పివి నర్సింహారావు ప్రవేశపెట్టిన సంస్కరణలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. బహుభాషా కోవిదుడని, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడాడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కత్తి వెంకన్న, కామెండ్ల ఆనందం, చిన్నం గణేష్, లచ్చయ్య, వీరభద్రం, బాలాజీ, లింగ, వీరన్న, బత్తిని వీరన్న, వెంకటేశ్వర్లు, లాలనాయక్, విశ్వనాధం, చిన్నం శ్రీనివాస్, బూర్గుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళకు ఆర్థిక సహాయం



*టేకులపల్లి,(ప్రభాతవార్త):*

మండలంలోని ఏ కాలనీతండాకు చెందిన భూక్యా బుజ్జి అనారోగ్యంతో బాధపడుతుండటంతో తండాకు చెందిన ఉద్యోగస్తులు ఆర్థిక సహాయం అందజేసినట్లు బుధవారం తెలిపారు. మహిళ భర్త చనిపోవడంతో కొన్ని సంవత్సరాల నుండి కూలి పనిచేస్తూ తమ పిల్లలను పోషించుకుంటూ, అతికష్టం మీద జీవనాన్ని కొనసాగిస్తున్న తరుణంలో కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఉద్యోగస్తులు తెలుసుకొని వైద్య ఖర్చుల కోసం 11వేల రూపాయలను అందజేసినట్లు తెలిపారు. సహాయం అందజేసిన వారిలో బానోత్ సక్రునాయక్, ధరావత్ చందు, ధరావత్ వీరన్న, ధరావత్ కిషన్, రమేష్, భూక్యా కిషోర్‌సింగ్, రంజిత్, బానోత్ రాజు, ధరావత్ వినోద్, భూక్యా ప్రసాద్, బానోత్ హూస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్ వేతనాలు బిల్లులను విడుదల చేయాలని సమ్మె నోటిసు

*టేకులపల్లి, (ప్రభాతవార్త):*

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే విడుదల చేయాలని బుధవారం మండల విద్యాశాఖ అధికారి రాంసిం గ్‌కు సీఐటియుసి ఆధ్వర్యంలో సమ్మె నోటిసును అందజేసినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు చెల్లించాలని కోరుతూ మధ్యాహ్న భోజనం కార్మికులు టోకెన్ సమ్మె చేయాలని జూలై 4,5తేదీలలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాల ముందు సమ్మె శిబిరం ఏర్పాటు చేస్తామని అన్నారు.

# దశలవారిగా సమస్యలు పరిష్కరిస్తాం



*మరిపెడ, జూన్28, (ప్రభాతవార్త*

ఫొటోగ్రాఫర్‌ల సమస్యలు దశలవారిగా పరిష్కరిస్తామని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలైన ఫొటోగ్రాఫర్‌లను గుర్తించి అర్హులైన వారందరికి డబుల్ బెడ్‌రూంలు అందజేస్తామన్నారు. బ్యాంకర్ల ద్వారా రుణాలు, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ భవనానికి ఖాలీస్థలం అందించేందుకు కృషిచేస్తానన్నారు. ఫొటోగ్రాఫర్‌లు ప్రజలకు చేస్తున్న సేవ అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పక్రుద్దీన్, నర్సయ్య, బద్రు, నరేష్, నరేందర్, రమేష్, రాజు, గణేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మోసాలపట్ల బాలికలు తగు జాగ్రత్తలు పాటించాలి




*మరిపెడ, జూన్28, (ప్రభాతవార్త*

నేటి కాలంలో బాలికలకు జరిగే మోసాల పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ, చైల్డ్‌లైన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల పరిరక్షణ, మానవ అక్రమ రవాణపై మండలస్థాయి అధికారులతో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. మండలంలోని బాలల సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. బాల్యవివాహాలు, బాలికలపై లైంగిక వేదింపులు, బాలికల పట్ల అనుచితంగా, అసభ్యకరంగా వ్యవహరించే వారిపై సంబందిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాలలు సైబర్‌నేరాలు, ఇతర యాప్‌ల ద్వారా మోసానికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో దన్‌సింగ్, ఎస్సై ఝాన్సి, ఎఫ్ఎంఎం ప్రాజెక్ట్ అధికారి శ్రీకాంత్, అరుణ, చైల్డ్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటేష్, బాలల పరిరక్షణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# - ఓటర్ గుర్తింపు కార్డును సవరణ చేసుకోవాలి

*దుగ్గొండి, జూన్ 28, (ప్రభాతవార్త*



యువతీ యువకులు ఓటరు గుర్తింపు కార్డులో తప్పులు ఉంటే సవరణ చేసుకోవాలని ఎంఆర్వో సంపత్‌కుమార్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఫామ్ సిక్స్ ద్వారా ఓటరుకు నమోదు చేసుకోవాలన్నారు. బీఎల్‌వోలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ తబుజుల్లా, ఆర్ఐ రాంబాబులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకాన్ని తక్షణమే అమలు పరచాలి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

అన్నదాతల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే అమలు పరచాలని తెలంగాణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జగిత్యాలలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నాడు విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు,అతివృష్టి,అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో అన్నదాతల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడంలో రాష్ట్ర సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు.ఆదప కాలంలో రైతులకు అండగా ఉండే ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలుచేసి ఉన్నట్లయితే ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో రైతుకలు అన్యాయం జరిగి ఉండేదన్నారు.అకాల వర్షాలతో గత ఏడాది పంట నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏలాంటి సాయం అందించలేదని ఆరోపించారు.రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకోని రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకాన్ని తక్షణమే అమలుచేయాలని లేకపోతే రైతుల



ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణ రెడ్డి,తెలంగాణ రైతు ఐక్యవేదిక నాయకులు కాటిపల్లి నాగేశ్వర్‌రెడ్డి,యాల్ల అంజిరెడ్డి,రాజరెడ్డి,శేఖర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక,ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

పురపాలక,ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌ను బుధవారం హైదరాబాద్‌లో కలిసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ జగిత్యాల మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులు,డబుల్ బెడ్‌రూం ప్రాజెక్టు నిర్మాణం దాదాపు చివరి దశలో ఉన్నందున ప్రాజెక్టు కోసం తాగునీటి సౌకర్యం,కరెంటు సదుపాయం కల్పించాలని కోరగా స్పందించిన మంత్రి రోడ్డు భవనాలు శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డికి,సంబంధిత అధికారులకు నిధుల మంజూరు చేయాలని తెలుపగా వారు సానుకూలంగా స్పందించగా మంత్రి కెటిఆర్‌కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,జగిత్యాల రూరల్ ఎంపిపి రాజేంద్రప్రసాద్ ఉన్నారు.



# మెప్మా బిల్డింగ్‌ను ఇతరులకు ఇవ్వడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన 35వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

మెప్మా బిల్డింగ్‌ను ఇతరులకు ఇవ్వడంపై బుధవారం కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు ఫిర్యాదు చేసిన 35వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇతరులకు ఇప్పించడం సరికాదని వెంటనే మెప్మా వాళ్లకే అప్పగించాలని అన్నారు.ఈ మెప్మా భవనంలో పట్టణ మహిళా సమైక్య సమావేశాలను నిర్వహించుకోవడానికి అనువైన స్థలం,గతంలో ఇక్కడ మహిళలకు జ్యూట్ బ్యాగ్‌ల,కుట్టు మిషన్‌ల శిక్షణ కేంద్రాలు కూడా ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు.ఇప్పుడున్న పిడి ఎటువంటి శిక్షణలు ఇవ్వకపోగా మహిళా సంఘాలను నిర్వీర్యం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఇక్కడ సెంటర్‌ను తొలగించి బాలరక్ష భవన్‌కు అప్పగించడం జరిగిందని కావున వెంటనే మెప్మా వారికి ఆ భవనాన్ని అప్పగించాలని,జగిత్యాల మున్సిపాలిటీలో ప్రస్తుతం ఉన్న ఇంచార్జీ కమీషనర్ నాలుగు జిల్లా పదవులతోని ఏ కార్యాలయంలో సక్రమంగా బాధ్యతలు చేపట్టడం లేదని కలెక్టర్ విచారణ చేపట్టి మెప్మా వారికే బిల్డింగ్ అప్పగించాలని పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బొద్దుల

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పెద్దపల్లి మండలం మూలసాల గ్రామానికి చెందిన పోరండ్ల రాజారాం ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని స్థానిక నాయకులు కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరారు. వెంటనే స్పందించి ఆయన రాజారాం కుటుంబానికి స్థానిక నాయకుల ద్వారా ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. స్పందించి సహాయం అందించిన బొద్దుల లక్ష్మణ్‌కు ఈసందర్భంగా రాజారాం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎలగందుల శంకర్, పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షులు సిరిపురం నర్సయ్య, మాజీ సర్పంచ్ మామిడి కొమురయ్య, కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు బింగి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ల కాంతయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, జిల్లా నాయకులు మామిడి రాజమల్లు, దశరథం, రాజారాం, సిరిపురం వీరేశం, రాజేశం తదితరులున్నారు.

# బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్‌కు సన్మానం

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

మండలానికి చెందిన రాజన్న సిరిసిల్లా జిల్లా బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి స్టడీ సర్కిల్ డైరెక్టర్‌గా పదవీ చేపట్టి సంవత్సర కాలం గడిచినందుకు ఈ సంవత్సర కాలలో పోటీ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థుల కోసం తాను చేసిన కృషిని అభినందిస్తూ తనను ముస్తాబాద్ మండలానికి చెందిన వారు కావడం మాకు ఎంతో గర్వంగా ఉందని మోర్రాపూర్ సర్పంచ్ భూక్యా దేవేందర్ నాయక్ వెంకటస్వామిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పరిధిపేట వెంకటేష్, సురేష్, రంజిత్, విశ్వనాథం, పొన్నాల సతీస్, బాబు, ప్రశాంత్ తదితరులున్నారు.

# మధుప్రియ ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాల పాత చిత్రీకరణ

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**

కమాన్‌పూర్ మండలం పేరపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి బోనాల పాట చిత్రీకరణ ప్రముఖ జానపద సినీ గాయని పెద్దింటి మధుప్రియ ఆధ్వర్యంలో చిత్రీకరించారు. కాగా ఈ పాటకు గ్రామ సర్పంచ్ తొగారి అన్నపూర్ణ అశోక్ పెద్దింటి మల్లేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కాగా గత సంవత్సరంలో కల్వచర్లలో ఎల్లమ్మ తల్లి బోనాల పాట చిత్రీకరించడం జరిగిందని, ఆ పాటకు మంచి స్పందన వచ్చిందని మల్లేష్ తెలిపారు. అలాగే గ్రామంలోని పోచమ్మల వద్ద ముందుగా పాటను చిత్రీకరించారు. అనంతరం గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ తల్లి గుడి వద్ద పాటను చిత్రీకరించడం జరిగిందని మధు ప్రియ తల్లిదండ్రులు పెద్దింటి మల్లేష్ సుజాతలు తెలిపారు. కాగా ఈ చిత్రానికి కెమరామెన్‌గా కమిలి వ్యవహరించారు.

# కవర్లు పంపిణీ చేసిన కౌన్సిలర్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణంలోని ఏడో వార్డులో బక్రీద్ పండుగ సందర్భంగా కవర్లు పంపిణీ చేసిన వార్డు కౌన్సిలర్ వల్లేపు రేణుక మొగిలి.వారి వెంట వార్డు ప్రజలు ఉన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని శ్రీవాణి డిగ్రీ, పిజి కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ అన్నారు. కళాశాల వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా నృత్యాలు చేస్తూ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుష్మ మాట్లాడుతూ కళాశాలలోఎక్కువ మంది విద్యార్థినీలు చదువుతున్నారు కాబట్టి ఆ విద్యార్థినీలు తమ కలలు సాకారం చేసుకోవడానికి తగినట్లు పట్టుదలతో కృషిచేయాలని అన్నారు. కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని అన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈకార్యక్రమంలో విద్యార్థినీలు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్ ఇంజనీర్‌కు సన్మానం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

ఓసిపి 3 ప్రాజెక్ట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న దుర్గాప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా బుధవారం ఆర్జీ 2 ఏరియా టిబిజికెఎస్ బ్రాంచి సెక్రటరీ, ఓసిపి 3 సేఫ్టీ కమిటీ మెంబర్ ఇటికాల బాలయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ తనకు ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్‌తో ఉన్న గత పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు. అంతేగాకుండా ఓసిపి 3 కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో దుర్గాప్రసాద్ కీలక పాత్ర వహించారని కొనియాడారు. యూనియన్ లీడర్స్‌కు, కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేవారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుక సంతోషాలతో గడవాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. కార్యక్రమంలో డ్రాగ్‌లైన్ ఇన్‌ఛార్జి ఆడేపు విజయ్‌కుమార్ తదితరులున్నారు.

# ఇంటింటా బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షుడు కస్తూరి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వెంకట్రావ్‌పల్లె గ్రామంలో గ్రామ శాఖ నాయకులతో కలిసి 261వ బూత్‌లో ఇంటింటికి తిరిగి తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావ్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అగ్రహారం శేఖర్, రమేష్, మడకంటి వెంకటేష్, భానను చందర్, నీరటి శ్రీకాంత్, నీరటి వెంకటేష్, మడకంటి రాకేష్ తదితరులున్నారు.

# నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ నాయకులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

మండలంలోని మోహినికుంట గ్రామంలో నాలుగు రోజుల క్రితం కొట్టూరి రాజమౌళి మృతి చెందగా, ఆ నిరుపేద కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు ఆ కుటుంబానికి ఆపదలో వెన్నంటి నిలిచి సహాయ, సహాకారాలు అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస రావు 25 కిలోల బియ్యం వితరణ చేయగా, గ్రామ అధ్యక్షుడు నారాయనోజు సతీష్ 2వేల రూపాయల ఆర్థిక సహాయం, రిక్కల లింగా రెడ్డి 2వేల రూపాయల నగదు సహాయం చేశారు. కార్యక్రమంలో గోవర్ధన్ రావు, కాసీం, శేఖర్ తదితరులున్నారు.

# కమాన్‌పూర్ మండల బిజెపి అధ్యక్షునిగా జంగపల్లి అజయ్

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**

కమాన్‌పూర్ మండల బిజెపి అధ్యక్షునిగా జంగపల్లి అజయ్ రెండవసారి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ కమాన్‌పూర్ మండల బిజెపి అధ్యక్షునిగా జంగపల్లి అజయ్‌ను నియమిస్తూ బుధవారం నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తనపై నమ్మకంతో రెండవసారి మండల అధ్యక్షునిగా నియమించినందుకు బిజెపి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.

# పేదల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

గూడూరు, జూన్ 28, ప్రభాతవార్త



రాష్ట్రంలో పేదవర్గాల కష్టాలు తొలగిపోవాలంటే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాలని, పార్టీకి ప్రజలంతా అండగా నిలవాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండలంలోని మూరుమూల అటవీ ప్రాంతంలో ఉన్న నేలవంచ, దొరవారితిమ్మాపురం గిరిజన గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజనులతో మాట్లాడి కాంగ్రెస్‌పార్టీ అధికారం లోకి వస్తే చేపట్టే సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఏకకాలంలో రూ.2 లక్షల పంట రుణం మాఫీ, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగవకాశాల కల్పన, స్వంత ఇల్లు నిర్మాణం కొరకు రూ.5 లక్షల ఆర్థికసాయం వంటి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రజల పక్షాన నిలబడేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్టె వెంటకటేశ్వర్లు, యూత్ అధ్యక్షుడు బొల్లికొండ మధుతో పాటు వీరస్వామి, మహేందర్, శ్రీనివాస్, రమేష్, రవి, శివకృష్ణ, వీరస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

కేసముద్రం, జూన్ 28, ప్రభాతవార్త



నవోదయ విద్యాలయంలో సీటు సాధించిన మండలానికి చెందిన మాలోతు డేవిడ్‌రాజ్‌ను బుధవారం సన్మానించారు. ఈ విద్యార్థి స్థానిక శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో 5వ తరగతి చదువుకున్నాడు. కాగా ఆ పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ ఆధ్వర్యంలో డేవిడ్‌రాజ్‌ను, అతని తల్లిదండ్రులను సన్మానించారు. విద్యార్థులు పోటీ తత్వంతో చదుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా పివి.నర్సింహారావు జయంతి

హుజూర్‌నగర్ జూన్ 28 ప్రభాతవార్త



కీ.శే. భారత మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి.నర్సింహారావు జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరాభవన్‌లో సీనియర్ నాయకులు బాచిమంచి గిరిబాబు అధ్యక్షతన నిర్వహించారు. పివి.నర్సింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డ్ మెంబర్ యరగాని నాగన్న, మాజీ మార్కెట్ ఛైర్మన్ సాముల శివారెడ్డి, మాజీ జడ్‌పిటిసి గల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పివి.నర్సింహారావు భారతదేశంలో భూ సంస్కరణలకు అనుగుణంగా తన భూమిని పేదలకు పంపిణీ చేసి నెహ్రూ, ఇందిరాగాంధీ ఆలోచనలు అమలు చేయడంలో పివి పాత్ర శ్లాఘనీయమని, బహుభాషా కోవిదునిగా, మైనార్టీ ప్రభుత్వాన్ని నడుపుతూ ఆర్థిక సంస్కరణలతో భారతదేశాన్ని ముందు వరుసలో ఉంచాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జక్కుల మల్లయ్య, ముశం సత్యనారాయణ, సమ్మెట సుబ్బరాజు, కోల మట్టయ్య, బెల్లంకొండ గురవయ్య, చింతకాయల రాము, బంటు సైదులు, ఇట్టిమళ్ల బెంజిమన్, కస్తాల సైదులు, పోతనబోయిన రామ్మూర్తి, రెడపంగు రాము, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణంలో లబ్దిదారులకు న్యాయం చేయాలి

**ఎంపిడివోకు వినతి**

చింతపల్లి, 28జూన్, ప్రభాతవార్త:



చింతపల్లి మండలంలో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాలపై విచారణ జరిపి లబ్దిదారులకు న్యాయం చేయాలని గురువారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఎంపిడివోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వివిద గ్రామాలలో మరుగుదొడ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి, అందుకు కారకులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిజమైన లబ్దిదారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో మరుగుదొడ్లు నిర్మించుకుని బిల్లుల కోసం తిరుగుతున్న లబ్దిదారుకులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎల్లంకి అశోక్, గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్లంకి చంద్రశేఖర్, పిల్లి వెంకన్న, వందనం ఆంజనేయులు, చెనమోని అంజయ్య, గోవిందు, శాంతయ్య, ఉప్పల యాదయ్య, గునుకుల రమేష్; మైనార్టీనాయకులు ఎండి. ఖాలేద్, నల్ల శంకర్, దాచేపల్లి మధు, ఎర్ర వెంకటయ్య, మాసని పెద్దయ్య, నల్లవెల్లి సంజీవ, అయితమోని ధన్‌రాజ్, పాషా, ఎస్‌కె. రంజాన్, కాంగ్రెస్ నాయకులు దూదిమెట్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన చల్లా

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలోని కూచ్‌రాజ్‌పల్లి గ్రామానికి చెందిన దాసరి సంతోష్ ఇటీవల మృతిచెందగా బుధవారం మృతుని కుటుంబాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పరామార్శించారు. ఈ సందర్బంగా మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్బంగా సంతోష్ కుటుంబానికి చల్లా నారాయణరెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య, నాయకులు కుమార్‌యాదవ్, కిరణ్‌గౌడ్, ఓదెలు, కుమార్, శ్రావణ్, రిషి, రజనికాంత్, సమ్మయ్య, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.




## పంచాయతి సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

గూడూరు, జూన్ 28, ప్రభాతవార్త



గ్రామపంచాయతీలలో పని చేస్తున్న సిబ్బంది, కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గ్రామ పంచాయతి వర్కర్స్, ఎంప్లాయిస్ జెఎసి ప్రతినిధులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు బుధవారం మండల పరిషత్ అధికారి రోజారాణికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీల్లో పని చేస్తున్న సిబ్బంది మొత్తాన్ని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని కోరారు. సిబ్బంది వేతనాల కొరకు ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటును కేటాయించాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పంచాయతి సిబ్బంది నియామకాలు చేపట్టాలని అన్నారు. జిఓ నం. 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కారోబార్లు, బిల్ కలెక్టర్లకు ప్రతేయక హోదాను కల్పించాలన్నారు. ప్రమాదబీమా కింద రూ.10 లక్షలు వర్తింపజేయాలన్నారు. మరిన్నీ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎసి ప్రతినిధులు బత్తుల వెంకటయ్య, ఎండి మొయినొద్దీన్, ఎ.సత్యనారాయణ, ముత్తయ్య, అయిలయ్య, నాగయ్య, లాలు, బ్రహ్మయ్య, బాలకృష్ణ, రాఘవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆటస్థలం కోసం విద్యార్థుల ఆందోళన

గూడూరు, జూన్ 28, ప్రభాతవార్త



తమకు ఆట స్థలం కావాలంటూ విద్యార్థులు ఆందోళనకు దిగిన సంఘటన మండలంలోని సీతానాగారం గ్రామంలో బుధవారం జరిగింది. ఆ గ్రామంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థులు తమకు ఆట స్థలం సమకూర్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆశ్రమ పాఠశాల పక్కనే ఉన్న మాజీ సర్పంచ్‌కు చెందిన ఖాళీ స్థలాన్ని ఇన్ని రోజులుగా ఆట స్థలంగా ఉపయోగించుకున్న విద్యార్థులు సదరు యజమాని ఆ భూమిని సాగు చేసేందుకు బుధవారం ట్రాక్టర్‌తో దున్ని కంచె కట్టే ప్రయత్నంలో ఉండగా విద్యార్థులు అక్కడికి చేరుకున్నారు. అయితే కొన్ని షరతులతో కూడిన ఒప్పందం ప్రకారం ఆ ఖాళీ స్థలాన్ని యజమాని ఆశ్రమ పాఠశాలకు డొనేట్ చేసే ఆలోచనతో ఉన్న క్రమంలో అధికారులు వెంటనే స్పందించి స్థల యజమానితో మాట్లాడి స్థలం డొనేట్ చేసే విధంగా మాట్లాడాలని విద్యార్థులు విజ్ఞప్తి చేసారు. కాగా తన స్వంత స్థలంలో సాగు చేసుకుంటుంటే అడ్డుకోవడమేమిటంటూ సదరు స్థల యజమాని పాఠశాల సిబ్బందితో వాగ్వివాదానికి దిగినట్లు తెలిసింది. కాగా ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నిస్తామని ఆయనకు నచ్చజెప్పినట్లు తెలిసింది.

# ప్రశాంత జీవనానికి ఆధ్యాత్మికత, భక్తి అవసరం

- జిల్లా పాలనాధికారి ఆర్.వి.కర్ణన్

- అంగరంగ వైభవంగా జగన్నాథ రథయాత్ర ప్రారంభం

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలో ఇస్కాన్ మెట్పల్లి, ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్రను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ.. కరీంనగర్ ఆధ్యాత్మిక నగరంగా రూపు దిద్దుకుంటుందని, ఎక్కడైతే ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందో అక్కడ ప్రశాంతత చేకూరుతుందని వారు తెలిపారు. పూరిలో జరిగే జగన్నాథ రథయాత్ర మాదిరిగా కరీంనగర్‌లో అంగరంగ వైభవంగా రథయాత్ర నిర్వహించడం నగరానికి గర్వకారణమని వారు తెలిపారు. ఇంకొక అతిథి కరీంనగర్ పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు మాట్లాడుతూ.. కరీంనగర్ ప్రజలంతా ఆ జగన్నాథ స్వామి కృపతో ప్రశాంత జీవితం గడపాలని, ప్రశాంతత లేని సమాజం అశాంతికి లోనవుతుందని, సమాజంలో శాంతి, మత సామరస్యం, సౌభ్రాతృత్వం కావాలని, ఆధ్యాత్మికత భక్తి ఉన్న చోట, సామరస్య, శాంతి, నెలకొంటుందని వారు తెలిపారు. తదనంతరం మేళతాళాలతో, నృత్యాలతో, కోలాటాలతో, డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా శోభాయమానంగా కరీంనగరన పురవీధుల గుండా వేలాది మంది తరలిరాగా జగన్నాథ రథోత్సవం యాత్ర ఘనంగా సాగింది. ఈ కార్యక్రమంలో సీఈవో ప్రియాంక ఐఏఎస్, మేయర్ యాదగిరి సునీల్‌రావు, ఇస్కాన్ మెట్పల్లి ప్రభుదాస్, జగన్నాథ రథయాత్ర కమిటీ చైర్మన్ కన్న కృష్ణ, ప్రజ్ఞా భారతి చైర్మన్ డాక్టర్ ఎల్.రాజభాస్కర్‌రెడ్డి, కో చైర్మన్లు కోమల్ల రాజేందర్‌రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, గాజుల రవీందర్, నంది శ్రీనివాస్, మందల నగేష్‌రెడ్డి, దేశిని శ్రీనివాస్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, డాక్టర్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి, డాక్టర్ శైలజ, సిఏడి నిరంజనాచారి తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఎక్కువ రుణాలు అందజేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అర్హులైన వారికి బ్యాంకర్లు అధికంగా రుణాలు మంజూరు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్ అన్నారు.బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట రుణాలు,సూక్ష్మ మధ్య తరహా రుణాలు,గృహ నిర్మాణం,విద్యా రుణాలు ఎక్కువ మొత్తంలో మంజూరు చేయాలని అన్నారు.గడిచిన ఆర్థిక సంవత్సరంలో 4519.60 కోట్ల రుణ ప్రణాళికకు గాను,3216.59 కోట్ల వివిధ రుణాలు అందించి 71.14 శాతం లక్ష్యాన్ని బ్యాంకులు సాధించారని అన్నారు.4691.26 కోట్లు డిపాజిట్లు,5922.10 కోట్లు అడ్వాన్సులు రూపేణ అందించడం జరిగాయని తెలిపారు.పంట రుణాల క్రింద 1655.31 కోట్లు,వ్యవసాయేతర రుణాలకు 984 కోట్లు,గృహ నిర్మాణంకు 47.87 కోట్లు,విద్యా రుణాలకు 15.54 కోట్లు,ఎమ్ఎస్ఎమ్ఈ కింద 287.39 కోట్లు,పిఎంఈజిపి 237 మంది లబ్దిదారులకు 1299.91 లక్షలు,ప్రధాన మంత్రి ముద్ర లోను క్రింద 14767 మందికి 146.99 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.గ్రామీణ మహిళా సంఘాలకు 709.80 కోట్లు,పట్టణ మహిళా సంఘాలకు 50.21 కోట్లు రుణాలు అందించడం జరిగాయని తెలిపారు.పిఎమ్ఎఫ్ఎమ్ఈ క్రింద ఇప్పటి వరకు 133 మందికి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ట్రైకార్ స్కీమ్ క్రింద 31 మందికి సిబ్సిడీ రిలీజ్ చేయగా,27 యూనిట్ల గ్రౌండింగ్ చేసినట్లు తెలిపారు.పిఎం స్వానిధి క్రింద మొదటి విడతలో 11464,రెండవ విడత 4494,మూడవ దశలో 245 మందికి మంజూరు చేశామని,మిగితావి వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.రుణాలు తిరిగి చెల్లించే విషయంలో సంబంధిత శాఖల అధికారులు,బ్యాంకర్లు సమన్వయంతో ఎన్‌పిఏ తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.అనంతరం 2023-24 ఆర్థిక సంవత్సరంలో 5147.62 కోట్లు రుణ ప్రణాళికను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఆర్‌బిఐ ఎల్‌డిఓ తేజ్ దీప్ బెహరా,నాబార్డ్ ఎజియం మనోహర్‌రెడ్డి,యూనియన్ బ్యాంక్ మేనేజర్ వెంకట్‌రెడ్డి,డిఆర్‌డిఓ లక్ష్మీనారాయణ,వివిధ శాఖల అధికారులు,వివిధ బ్యాంకుల కంట్రోలర్స్,బ్యాంక్ మేనేజర్లు,తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఓటరు జాబితా లక్ష్యంగా పని చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** స్వచ్ఛ ఓటరు జాబితా తయారు చేయడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని, భారత ఎన్నికల కమిషన్ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. బుధవారం జిల్లాకలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపుకలెక్టర్ వి.లక్ష్మినారాయణతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లాలోని తహశీల్దార్లతో జూమ్ వీడియో సమావేశం నిర్వహించి, స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన సమావేశంలో స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఓటర్ల జనాభా నిష్పత్తి, పురుష, స్త్రీ ఓటర్ల నిష్పత్తి పోలింగ్ కేంద్రాల వారీగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ తహశీల్దార్‌లకు సూచించారు. జిల్లాలో ఇంటి సర్వే పూర్తి చేసి, సదరు వివరాలను బిఎల్ఓ యాప్‌లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. 6ఓట్ల కంటే అధికంగా ఒక ఇంటిలో ఓటర్లు ఉంటే ఆ ఇంటి నెంబర్‌కు ఎన్నికల నిమిత్తం సబ్ సెంటర్లు ఇచ్చి ఓటర్లుగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో దాదాపు 7వేల 72ఓటర్లు ఇంట్లో 6 ఓట్ల కంటే అధికంగా ఉన్న క్యాటగిరిలో ఉన్నారని, వీరి దగ్గర నుంచి ఫారం 8 తీసుకొని ఆ ఇంటి నెంబర్, సబ్ నెంబర్లు సృష్టించి నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. నూతన ఓటర్ల నమోదు జులై 13 నాటికి పూర్తి చేయాలని, ఆగస్టు 2న డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురించాలని అన్నారు. జిల్లాలో ప్రతి దరఖాస్తు యొక్క ఫైల్ అందుబాటులో ఉండాలని, ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ పకడ్బందీగా స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పన దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు వెంకట మాధవ రావు, వీరబ్రహ్మాచారి, తహశీల్దార్లు, ఎలక్షన్ డిటి ప్రవీణ్ తదితరులున్నారు.

# రహదారి భద్రత ఒక జీవన విధానం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్

**తిమ్మాపూర్:** రహదారి భద్రత నినాదం కాదని మనం అనుసరించాల్సిన జీవన విధానం అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉప రవాణా కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కొత్తపల్లిహవేలిలో బుధవారం ఆటో డ్రైవర్లకు యూనిఫామ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ రహదారి ను ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని తెలిపారు. భారత దేశంలో సంవత్సరానికి అక్షరాల అరవై వేల మంది రోడ్డు ప్రమాదాల వల్ల మరణిస్తున్నారని అందులో ఎక్కువ శాతం మానవ తప్పిదాల వల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వాటిని నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని తెలిపారు.త్రాగి వాహనం నడపడం,విశ్రాంతి లేకుండా వాహనంనడపడం వల్ల ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వెల్లడించారు.రహదారి భద్రత నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. అంతేకాకుండా ప్రయాణీకులను గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చాల్సిన బాధ్యత ఆటో డ్రైవర్లపై ఉందని ,వారు డ్రైవింగ్ చేసేటప్పుడు యూనిఫామ్ ధరించడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,ప్రయాణీకుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని తెలిపారు.తనిఖీలు చేపట్టడం ద్వారా వివిధ శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని చంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో నిర్వహకులు ఘన్ శ్యాం ఓఝూ అనుమోలు ఓఝూ పెంటిరాజు, ముకల జయరాములు,ఉప్పల శ్రీనిధి, తదితరులు పాల్గొన్నారు.



## హైమాస్ లైట్లను పరిశీలించిన డిప్యూటీ సీఈవో



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలంలో జిల్లా పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను రాజన్న సిరిసిల్ల జడ్పీ డిప్యూటీ సీఈవో ఎం.గీత బుధవారం పరిశీలించారు. చందుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద, నర్సింగాపూర్‌లో లక్ష రూపాయలతో ఈ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ లైట్లకు ఆన్లైన్ పేమెంట్ ఉండడంతో స్వయంగా పరిశీలించి ఫోటోలు ఆన్‌లైన్‌లో చిత్రీకరించారు. ఈమె వెంట ఎంపిడివో రవీందర్ ఉన్నారు.

# ప్రజలకు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజలకు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు.బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ, జిల్లాలో నిర్వహించే గ్రూప్ ఫోర్ కేంద్రాల వద్ద పకడ్బందిగా బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో నమోదు అయిన కేసులు గ్రేవ్ నాన్‌గ్రేవ్ కేసులు వాటిపై చేసిన దర్యాప్తు వివారణ స్థితి గతులు వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు. క్వాలిటి ఆఫ్ ఇన్విస్టిగేషన్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ దర్యాప్తులో ఉండాలని నేరస్తులకు చట్ట ప్రకారం పడే శిక్ష తప్పించుకోకుండా రికార్డుల నిర్వహణ సాక్ష్యధారాల సేరణ ఉండాలిని అన్నారు. పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్లును త్వరగా ఎగ్జిక్యూట్ చేయడం వల్ల కేసుల విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరుగుటకు ఆస్కారం ఉంటుందని అన్నారు. నాన్బెలబుల్ వారెంట్స్ సంబందిత వ్యక్తులకు జరిచేయడంలో ఎలాంటి జాప్యం కాని నిర్లక్ష్యంగా వ్యవహరించకుండ చూసుకోవాలని అన్నారు. గ్రామాలను అధికారులు విలేజ్ ఆఫీసర్స్ సందర్శిస్తూ ప్రజలతో మమేకమౌతు వారి సమస్యలు తెలుసుకోవాలని అన్నారు.గురువారం తొలి ఏకదశి ,బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఆదేశించారు. గత నెలలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ప్రజలకు సమర్థ వంతమైన సేవలందించిన 28 అధికారులకు, సిబ్బందికి ప్రశంశ పత్రాలు అందజేసి అభినందించారు. వరీక్ష కేంద్రల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తు ప్రత్యేక పోలీస్ నిఘ ఉంచాలని అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ నిర్వహించిన సురక్ష దినోత్సవం,తెలంగాణ రన్ తో 22 తేది వరకు నిర్వహించిన కార్యక్రమాలను విజయవతం చేయడంలో కృషి చేసిన అధికారులకు జిల్లా ఎస్పి అభినందించి రివార్డ్స్ అందజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పి విశ్వ ప్రసాద్, నాగేంద్రక చారి, రవికుమార్, సిఐలు, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.